



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 19 ఫిబ్రవరి 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 116

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ దశమి మ.12.00, మృగశిర మ.1.39 వర్జ్యం రా.10.19 నుంచి 11.58 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం మ.12.37 నుంచి 1.23 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.41 వరకు

## మూడోసారి గెలుపు మనదే

- ఏ కోశానా అనుమానం అక్కర్లేదు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే పూడ్చలేని నష్టం
- భాజపా జాతీయ మండలి సమావేశంలో మోడీ ప్రసంగం
- నవభారత్ నిర్మాణం కోసం 24 గంటలు పనిచేద్దాం
- బిజేపి శ్రేణులకు ప్రధానమంత్రి పిలుపు



నవభారత్ నిర్మాణం కోసం అహర్నిశలు పనిచేద్దామని భాజపా శ్రేణులకు ఆ పార్టీ నేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. భాజపా జాతీయ మండలి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వచ్చే వంద రోజులు పార్టీకి ఎంతో కీలకమని, ఈసారి 370 సీట్ల మైలురాయిని అందుకోవాలన్నారు. గడిచిన పదేళ్లలో దేశ రూపురేఖలు మారిపోయాయి.

2 లో

## ప్రపంచాన్ని మార్చగల ఆయుధం విద్య

- యువత విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల రజతోత్సవ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్



ప్రపంచ స్థితిగతులను మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అని రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఆదివారం గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

2 లో

## మెగా డీఎస్సీని స్వాగతిస్తున్నాం



3 లో

- సీఎం రేవంత్ అధికారులపై ఆధారపడటం మంచిది కాదు
- ఉపాధ్యాయ, నిరుద్యోగ, ఉద్యోగ సంఘాలతో చర్చలు జరుపాలి
- సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ ఆర్ కృష్ణయ్య లేఖ

## రాష్ట్రాన్ని బాగు చేసుకొందాం



5 లో

- వైసీపీని గద్దె దించడానికి రెండు నెలలు కష్టపడదాం
- సినిమాలు విడుదలైనప్పుడే మనం మెగా ఫ్యాన్స్...మిగిలిన సమయంలో జన సైనికులం
- వచ్చేది జనసేన- టీడీపీ ఉమ్మడి ప్రభుత్వమే

## భారత్ వైఖరి సరైనదే

- రష్యా నుంచి చమురు కొనుగోలును విమర్శిస్తే ఎలా?
- ఇజ్రాయెల్‌పై జరిగిన దాడి ఉగ్రదాడిగానే భావిస్తున్నాం
- అమెరికా, చైనా ప్రతినిధులతో భేటీ
- మ్యూనిచ్ సదస్సులో భారత విదేశాంగ మంత్రి జైశంకర్



2 లో

## చట్టాన్ని ఉపేక్షిస్తే సహించం

- మా పాలన జనాభీష్టం
- ప్రజల సహకారంతో పథకాలను పరుగు పెట్టిస్తాం
- నానక్ రామ్ గూడలో తెలంగాణ స్టేట్ ఫైర్ సర్వీసెస్ హెడ్ క్వార్టర్స్ బిల్డింగ్‌ను ప్రారంభోత్సవ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- 30 ఏళ్లుగా రాజకీయాలు ఎలా ఉన్నా హైదరాబాద్ అభివృద్ధి మాత్రం ఆగలేదు
- హైదరాబాద్ నగరం ప్రపంచంతో పోటీ పడుతోందని వెల్లడి

ప్రమాదం జరిగినపుడు అందరికంటే ముందుండేది ఫైర్ డిపార్ట్ మెంట్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల రక్షణ కోసం ఫైర్ సిబ్బంది ప్రాణాలకు తెగించి పోరాడుతారని, ప్రపంచంతో హైదరాబాద్ నగరం పోటీ పడుతోందన్నారు. ఆదివారం హైదరాబాద్ నానక్ రాం గూడలోని తెలంగాణ స్టేట్ ఫైర్ సర్వీసెస్ హెడ్ క్వార్టర్స్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో శాంతి భద్రతలు సరైన విధంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయన్నారు.



3 లో

## ఆశీర్వదిస్తే మరింత మేలు చేస్తా



### ఫ్యాన్ ఎప్పుడూ ఇంట్లో తిరుగుతూ ఉండాలి సైకిల్ ఎప్పుడూ ఇంటి బయట ఉండాలి

- త్రాగేసిన టీ గ్లాస్ ఎప్పుడూ సింక్‌లోనే ఉండాలి
- రాప్తాడు వైఎస్సార్‌సీపీ సిద్ధం భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- మోసం చేయడమే చంద్రబాబు ఆనవాయితీ
- రెండు సిద్ధాంతాల మధ్య జరగబోతున్న యుద్ధం
- రైతులకు గుర్తొచ్చే ఒక్కటైనా పథకం ఉందా
- చంద్రబాబుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సవాల్

వివరాలు-2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## జగన్‌తో చర్చించేందుకు నేను రెడీ

- బూటకపు ప్రసంగాలు కాదు...దమ్ముంటే నాతో బహిరంగ చర్చకు జగన్ సిద్ధమా?
- ఎవరి పాలన స్వర్ణయుగమో, ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దాం? చర్చకు వచ్చే దమ్ముందా జగన్?
- జగన్ సిద్ధం అని సభలు పెట్టి...అశుద్ధం మాటలు చెపుతున్నాడు
- 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్
- వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారు



2 లో

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ ఆరాచక, విధ్వంస పాలనపై సీఎంతో చర్చకు తాను సిద్ధం అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వందల కోట్లు ఖర్చు చేస్తూ....అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతూ జగన్ చెబుతున్న అసత్యాల నిగ్గుతేల్చేందుకు తాను సిద్ధం అని చంద్రబాబు నాయుడు ప్రకటించారు. బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు కాదు...దమ్ముంటే నాతో బహిరంగ చర్చకు జగన్ సిద్ధమా? ఏ అంశం మీదైనా..ఎక్కడైనా, ఏ రోజైనా చర్చకు నేను సిద్ధమే అని చంద్రబాబు అన్నారు.

## జగన్ ఒక జలగ

- ఇసుకతో అప్పనంగా దోపిడీ
- జగన్ మాదిరిగా పరదాలు మాటున తిరగలేదు
- విశాఖపట్నం తూర్పు నియోజకవర్గంలో జరిగిన శంఖారావం సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్


ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ ఒక కటింగ్..ఫిటింగ్ మాస్టర్ అని మండిపడ్డారు. ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్ అని విరుచుకుపడ్డారు. రెండు నెలల్లో టీడీపీ-జనసేన కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. విశాఖపట్నం తూర్పు నియోజకవర్గంలో జరిగిన శంఖారావం సభలో నారా లోకేష్ మాట్లాడారు. గత ఏడు రోజులుగా ఉత్తరాంధ్రతో పర్యటిస్తున్నాను.



2 లో

సూర్య
హైదరాబాద్
సోమవారం
19 ఫిబ్రవరి 2024





# ప్రజల కష్టాల్లోంచి పుట్టిందే వైఎస్సార్సీపీ మేనిఫెస్టో

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ ఏడాది మార్చి నెలలో జరగనున్న పదో తరగతి పరీక్షల్లో అత్యధికంగా 72.54 శాతం మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పరీక్షలు రాయనున్నట్లు, పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం చదువులు అందుబాటులోకి తెచ్చే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన విద్యా సంస్కరణలు మంచి ఫలితాలనిచ్చాయని రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ సాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం సోషల్ మీడియా వేదికగా పలు అంశాలు వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 6.23 లక్షల మంది పదో తరగతి విద్యార్థుల్లో 4.51 లక్షల మంది ఇంగ్లీష్ లోనే పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇదేళ్లలో 25 శాతం మంది విద్యార్థులు తెలుగు మీడియం నుండి ఇంగ్లీష్ మీడియంలోకి మారారని చెప్పారు. ప్రజల కష్టాల్లోంచి పుట్టిందే వైఎస్సార్సీపీ మేనిఫెస్టో : రాష్ట్రంలో సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి అన్ని వర్గాల ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని వాటిని తొలగించేందుకు రూపొందించిన పవిత్ర గ్రంథమే వైఎస్సార్సీపీ మేనిఫెస్టో అని ఈ మేరకు అమలు చేసే పథకాలు ప్రజలను పేదరికం నుంచి దూరం చేశాయని విజయసాయి రెడ్డి అన్నారు. అయితే చంద్రబాబు మేనిఫెస్టో మాత్రం పక్క రాష్ట్రాల నుంచి పుట్టుకొచ్చిందని అన్నారు.

**ఫైబర్ ఫ్రాడ్ చంద్రబాబు :** ఫైబర్ నెట్ స్కాంలో చంద్రబాబును ఏ1గా పేర్కొంటూ ఏసీబీ కోర్టులో సీఐడీ ఛార్జ్ షీట్ దాఖలు చేసిందని అన్నారు.

# మూడోసారి గెలుపు మనదే

**● ఏ కోశానా అనుమానం అక్కర్లేదు ● కాంగ్రెస్‌కు ఓటేస్తే పూడ్చలేని నష్టం ● భాజపా జాతీయ మండలి సమావేశంలో మోడీ ప్రసంగం ● నవభారత్ నిర్మాణం కోసం 24 గంటలు పనిచేద్దాం ● బిజేపి శ్రేణులకు ప్రధానమంత్రి పిలుపు**



డిల్లీ: నవభారత్ నిర్మాణం కోసం అహర్నిశలు పనిచేద్దామని భాజపా శ్రేణులకు ఆ పార్టీ నేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ( ) పిలుపునిచ్చారు. భాజపా జాతీయ మండలి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వచ్చే వంద రోజులు పార్టీకి ఎంతో కీలకమని, ఈసారి 370 సీట్ల మైలురాయిని అందుకోవాలన్నారు. గడిచిన పదేళ్లలో దేశ రూపురేఖలు మారిపోయాయి. 25 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారు. భారత్ అభివృద్ధిని ప్రపంచమంతా గుర్తిస్తోంది. దేశం కోసం మనం చేయాల్సింది ఇంకా చాలా ఉంది. ఏక్‌భారత్, శ్రేష్ఠ్ భారత్ అన్నదే మన నినాదంఅని తెలిపారు.

మూడోసారి గెలుపుపై ఎవరికీ ఎలాంటి అనుమానం అక్కర్లేదు. రాజకీయ పండితులెవరికీ మన గెలువు కారణాలు దొరకవు. నేను వీధుల వెంట వెళ్తున్నప్పుడు ప్రజల ఆశీర్వాద వర్షం కురుస్తోంది. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతీయ మూలసూత్రం. భిన్నత్వంలో ఏకత్వం మరింత బలోపేతం దిశగానే పనిచేస్తున్నాంఅని ప్రధాని మోదీ చెప్పారు.

నిరంతర త్యాగాల వల్లే ప్రజల విశ్వాసం చూరగొన్నాం. ప్రతిపక్షాలు అని చెప్పే పార్టీలన్నీ కుటుంబ పార్టీలే. అక్కడ అధికారం వారసత్వంగా సంక్రమిస్తుంది. భాజపా వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకం. దేశంలో అనేక అనర్థాలకు కాంగ్రెస్ పార్టీయే కారణం. అధికారం సంపాదించాలనే ఆలోచన తప్ప దేశాభివృద్ధికి ఆ పార్టీ వద్ద అజెండా లేదు.

రక్షణ దళాల సామర్థ్యంపై కాంగ్రెస్‌కు స్పష్టత లేదు. నూతన సాంకేతిక పరిజ్ఞానం, నవీన ఆయుధ సంపత్తితో సైనిక దళాలను బలోపేతం చేశాం. కానీ, ఆ పార్టీ నిరంతరం రక్షణ దళాల సామర్థ్యాన్ని శంకిస్తుంది. ప్రజలందరికీ ఒక్కటే విజ్ఞప్తి. మోదీపై కోపంతో కాంగ్రెస్‌కు ఓటేస్తే పూడ్చలేని నష్టం జరుగుతుంది అని ప్రధాని వ్యాఖ్యానించారు.

# భారత్ వైఖరి సరైనదే



మ్యూనిచ్.. సరిహద్దు ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ భారత్-చైనా విదేశాంగ మంత్రులు శనివారం కొద్దిసేపు మాట్లాడుకొన్నారు. వీరి సమావేశానికి జర్మనీలోని మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ వేదికగా మారింది. ఇదే వేదికపై అమెరికా సహా పలు పశ్చిమ దేశాల మంత్రులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విదేశీ మీడియాకు మరోసారి చురకలంటించారు. సదస్సు విరామ సమయంలో జైశంకర్ , చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మాట్లాడుకొన్నారు. వీరి మధ్య జరిగిన సంభాషణ వివరాలు మాత్రం వెల్లడి కాలేదు. దాదాపు ఆరు నెలల తర్వాత ఇరువురు నేతలు కలుసుకోవడం ప్రాధాన్యం సంతరించుకొంది. మరోవైపు ఇదే సదస్సులో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, జర్మనీ విదేశాంగ మంత్రి అన్నాలెనా బేర్‌బాక్‌తో కూడా జైశంకర్ భేటీ అయ్యారు. అనంతరం ఆయన్ను అంతర్జాతీయ మీడియా పలు ప్రశ్నలు అడిగింది. ఈ విలేకర్ల సమావేశ ప్రారంభంలో వ్యాఖ్యాత మాట్లాడుతూ భారత్ ఇంకా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందని వారికి ఉప్పందించాడు. దీనికి మన విదేశాంగ మంత్రి స్పందిస్తూ.. ఆ విషయాన్ని ఓ సమస్యగా ఎందుకు చిత్రీకరిస్తున్నారు? భారత్ తెలివైంది.. తగినన్ని అవకాశాలు వచ్చాయి. ఈ విషయంలో మమ్మల్ని అభినందించాలే కానీ, విమర్శించకూడదు. అయినా, ఇతరులకు ఇదొక సమస్య అని నేను అనుకోను. ఎటువంటి సెంటిమెంట్‌కు చోటు లేని వ్యవహారం. మంచి భాగస్వాములు ఆప్షన్లు ఇస్తారు.. తెలివైన భాగస్వాములు వాటిల్లో కొన్ని ఎంచుకొంటారు అని పేర్కొన్నారు. అదే సమయంలో అక్కడున్న బ్లింకెన్, బేర్‌బాక్ నవ్వుతూ మిన్నకుండిపోయారు. అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌పై జరిగిన దానిని ఉగ్రదాడిగా జైశంకర్ అభివర్ణించారు. అదే సమయంలో టెల్‌అవీవ్ కూడా తన ప్రతిస్పందన వేళ అంతర్జాతీయ చట్టాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు.

# జగన్ ఒక జలగ

**● ఇసుకతో అప్పనంగా దోపిడీ ● జగన్ మాదిరిగా పరదాలు మాటున తిరగలేదు ● విశాఖపట్నం తూర్పు నియోజకవర్గంలో శంఖారావం సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్**



విశాఖపట్నం, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ ఒక కటింగ్..ఫిటింగ్ మాస్టర్ అని మండిపడ్డారు. ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్ అని విరుచుకుపడ్డారు. రెండు నెలల్లో టీడీపీ-జనసేన కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. విశాఖపట్నం తూర్పు నియోజకవర్గంలో జరిగిన శంఖారావం సభలో నారా లోకేష్ మాట్లాడారు. గత ఏడు రోజులుగా ఉత్తరాంధ్రతో పర్యటిస్తున్నాను. ఇక్కడి యువత గర్జిస్తుంది. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో జాబ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా విశాఖ ఉండేది. ఇప్పుడు గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మారింది. ఎమ్మెల్సీ అనంతబాబు గంజాయి సరఫరా చేస్తున్నాడు. దళితులను చంపి డోర్ డెలివరీ చేస్తున్నాడు. విశాఖను విషాద పట్నంగా సీఎం జగన్ మార్చారు. విశాఖలో రోజుకో మర్డర్, రోజుకో భూ కబ్జా జరుగుతున్నాయి. మీ కుటుంబాన్ని ఎవరు కిడ్నాప్ చేశారని ఎంపీని అడగండి. ఎమ్మార్వో రమణయ్యని కిరాతకంగా చంపారు. ఆదాయం ఎక్కడ ఎక్కువ వస్తే అక్కడికి జగన్ వెళ్తాడు. జగన్ అర్జునుడు కాదు భస్మాసురుడు. లక్ష కోట్ల ఆస్తి, లక్ష రూపాయలు చెప్పులు, వెయ్యి రూపాయలు నీళ్ళు తాగే జగన్ పెత్తందారుడు. జగన్ జలగ లాంటి వాడు. ఇసుక ద్వారా రోజు 3 కోట్లు, సంవత్సరానికి 1000 కోట్లు పైగా సంపాదిస్తున్నాడు. గూగుల్‌లో 6093 అని కొడితే జగన్ ఫొటో వస్తుంది. పేద విద్యార్థులు అంటే జగన్‌కు చిన్న చూపు. జగన్ పిల్లలు మాత్రం విదేశాల్లో చదువుతారు. గాలిపై కూడా పన్ను వేస్తాడెమో. మూడు రాజధానులు పెట్టి మూడు ముక్కలాట ఆడుతున్నాడు. 500 కోట్లతో ఋషి కొండను నిర్మిస్తున్నాడు. పంచ గ్రామాల సమస్య పరిష్కరించే బాధ్యత మేమే తీసుకుంటాం. టి.డి.ఆర్ పేరుతో మధురవాడలో కోట్లు కుంభకోణం చేశారు. భయం నా బయోడేటాలో లేదు. భయ పడకుండా పాదయాత్ర చేశా. జగన్ మాదిరిగా పరదాలు మాటున తిరగలేదు. టీడీపీ జనసేన కలిసి పోరాడాలి. టీడీపీ జనసేన మధ్య పేటీఎం బ్యాచ్ చిచ్చు పెడుతుంది. ఐదేళ్లలో సీఎం జగన్ 100 పథకాలు కట్ చేశారు. రైతులకు అండగా ఉండటానికి రూ.25 వేల ఆర్థిక సాయం చేస్తాం. చంద్రబాబు పాలనలో నెలకో కంపెనీ వస్తే.. జగన్ తరిమివేశారు. 60 లక్షల మంది అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్లను తనకు అన్నా ఎన్టీఆర్ ఇచ్చారు. మీ అందరినీ గుండెల్లో పెట్టుకొని కాపాడతాను. తనపై కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారు. 2019కి ముందు ఒక్క కేసు లేదు. వైసీపీ నేతలు, అధికారులను వదలను. అందరి పేర్లు ఎర్ర బుక్‌లో రాసి ఉన్నాయి. ఎర్ర బుక్‌పై కేసు పెడతారాట. దొంగ కేసు పెట్టి, 53 రోజులు చంద్రబాబును జైలులో ఉంచారు. తన జోలికొస్తే తోలు తీస్తా. విశాఖ ఈస్ట్‌లో ఉన్నా, అరెస్ట్ చేయి. ధైర్యంతో పాదయాత్ర చేశా. చంద్రబాబు అరెస్టైన సమయంలో తనకు ఫోన్ చేసిన వ్యక్తి పవన్ కల్యాణ్. సంఘీభావం తెలిపేందుకు రాకుండా అడ్డుకున్నారు. సైకో జగన్‌ను తరిమి తరిమి కొట్టాల్సిన అవసరం ఉంది. పసుపు సైన్యం, జన సైనికులు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని నారా లోకేశ్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి పై యుద్ధం చేయాల్సిన అవసరం ఉందని నారా లోకేశ్ అభిప్రాయ పడ్డారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని స్పష్టం చేశారు.



**విశాఖను విషాదపట్నంగా మార్చేశారు :** వైసీపీ పాలనలో విశాఖను గంజాయి క్యాపిటల్‌గా మార్చారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. నగరంలోని తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన శంఖారావం సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం అప్పులమయం చేసింది. విశాఖను విషాదపట్నంగా మార్చేశారు. నగరానికి చంద్రబాబు నెలకొక ఐటీ కంపెనీ తీసుకొచ్చారు. ఇప్పుడు రోజుకో భూకుంభకోణం, హత్యలు, కిడ్నాప్‌లు జరుగుతున్నాయి. లాలూచీతో విశాఖ ఉక్కును ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టేందుకు జగన్ ప్రయత్నాలు చేస్తున్నారు. రెండు నెలల్లో టీడీపీ -జనసేన ప్రభుత్వం ఏర్పడుతుంది. అధికారంలోకి వచ్చాక విశాఖ ఉక్కును అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటాం. రైల్వే జోన్, నగరానికి మెట్రో ప్రాజెక్టు హామీలను జగన్ నెరవేర్చలేదు. చంద్రబాబు సూపర్-6 పేరుతో హామీలను ప్రకటించారు. ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఏటా డీఎస్సీ ప్రకటిస్తాం. నిరుద్యోగులకు రూ.3వేల నిరుద్యోగ భృతి, 18-59 ఏళ్లలోపు మహిళలకు నెలకు రూ.1500 అందజేస్తామని లోకేశ్ తెలిపారు.

# ఆశీర్వదిస్తే మరింత మేలు చేస్తా



అనంతపురం జిల్లా రాప్తాడు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : విశ్వసనీయతకు, వంచనకు మధ్య యుద్ధం జరుగుతోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాప్తాడు వైఎస్సార్‌సీపీ సిద్ధం భారీ బహిరంగ సభలో మాట్లాడుతూ, ఈ రోజు రాయలసీమలో సముద్రం కనిపిస్తోంది. జిల్లాల పునర్విభజన తరువాత రాయలసీమకు జల సముద్రం తరలి వస్తే ఈ రోజు రాప్తాడుకు జన సముద్రం తరలి వచ్చింది. ఈ జన సముద్రానికి, రాయలసీమ గడ్డకు, ఇక్కడున్న ప్రతి సీమ బిడ్డకు మీ జగన్ నిండు మనసుతో గుండెల నిండా ప్రేమతో అభివాదం చేస్తున్నాడు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాల మధ్య జరగబోతున్న యుద్ధం అని సీఎం పేర్కొన్నారు. కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేవి మాత్రమే కాదు. ఈ ఐదేళ్ల కాలంలో ఇంటింటికీ మనందరి ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమం,పథకాలు కొనసాగాలని అడుగులేస్తున్న మనకు వీటన్నింటినీ రద్దు చేయడమే లక్ష్యంగా డ్రామాలు ఆడుతున్న చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఈ యుద్ధానికి మీరు సిద్ధమేనా? అంటూ పార్టీ శ్రేణులకు సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు. ఈ యుద్ధంలో పేదలు ఒకవైపున.. పెత్తందారులు మరోవైపున ఉన్నారు. మాట ఇచ్చి నిలబెట్టుకున్న మనకు, మాట తప్పడమే అలవాటుగా ఉన్న ఆ పెత్తందారులకూ మధ్య జరుగుతున్నదీ యుద్ధం. విశ్వసనీయతకు, వంచనకు మధ్య జరుగుతున్న యుద్ధమిది. పేదవాడి భవిష్యత్తు కోసం, వారి తరఫున నిలబడేందుకు మీరందరూ సిద్ధమేనా? అన్నారు.

రైతులకు గుర్తొచ్చే ఒక్కటైనా పథకం ఉందా : ఈ యుద్ధం వేరే రాష్ట్రంలో ఉంటూ మోసం చేసేందుకు అప్పుడప్పుడూ వచ్చేందుకు వస్తున్న నాన్ రెసిడెంట్ ఆంధ్రాస్‌కు...ఈ గడ్డమీదే పుట్టి.. ఈ గడ్డమీద మమకారంతో ఇక్కడే ఇల్లు కట్టుకుని, ప్రజలమధ్యే ఉన్న మనకూ మధ్య జరుగుతోంది. ఇదే వేదిక నుంచి చంద్రబాబు నాయుడుకు ఒక సవాలు విసురుతున్నా..పద్నాలుగేళ్లు సీఎంగా పరిపాలన చేశారు. మూడుసార్లు సీఎం కుర్చీలో కుర్చున్నారు. మరి మీ పేరు చెబితే రైతులకు గుర్తొచ్చే ఒక్కటైనా పథకం ఉందా అని చంద్రబాబును అడుగుతున్నా. అయ్యా చంద్రబాబు.. మీ పేరు చెబితే అక్క చెల్లెమ్మలకు గుర్తొచ్చే పథకం... కనీసం ఒక్కటంటే ఒక్కటైనా ఉందా? చంద్రబాబు పేరు చెబితే బడికెళ్లే పిల్లలకైనా, కాలేజి వెళ్లే విద్యార్థులకైనా గుర్తుకొచ్చే పథకం ఏదైనా ఒక్కటైనా ఉందా? పోనీ.. రైతన్నలకూ, అక్కచెల్లెమ్మలు, విద్యార్థులకూ చంద్రబాబు పేరు చెబితే గుర్తుకొచ్చే పథకం ఒక్కటంటే ఒక్కటి లేదు.. కనీసం అవ్వాతాతలైనా మమ్మల్ని బాగా చూసుకున్నాడు... పింఛన్ ఇంటికైనా పంపే పరిస్థితి ఉందా? అని అడుగుతున్నారు. బాబు పేరు చెబితే ఏ ఒక్కరికీ ఆయన సీఎంగా ఉండగా ఫలాన మంచి చేశాడని, ఫలానా మంచి పథకం తీసుకొచ్చాడని గుర్తుకురాదు. ప్రజల ఆరోగ్యం కోసం మీరు చేసిన ఒక్క మంచి పనైనా ఉందా? తీసుకొచ్చిన ఒక్క స్కీమైనా ఉందా?. రాష్ట్రంలోని ఏ గ్రామంలోనైనా మధ్యలో నిలబడి మీరు ఏర్పాటు చేసిన పరిపాలన వ్యవస్థ కనీసం ఒక్కటైనా కనిపిస్తోందా? బాగుపడిన స్కూళ్లున్నాయా?. ఆసుపత్రులున్నాయా? అని ప్రశ్నించారు.

# ప్రపంచాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధం విద్య


**● యువత విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి ● గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల రజితోత్సవ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్**



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రపంచ స్థితిగతులను మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అని రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఆదివారం గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల 1998లో 180 మంది విద్యార్థులతో ప్రారంభమై ఇప్పుడు 1400 మంది విద్యార్థులకు చేరుకోవటం కళాశాల వ్యవస్థాపకులు రామ శేషాద్రిరావు దూరదృష్టి అభినందనించదగిన అంశమని అన్నారు. కళాశాల గత 25 సంవత్సరాలలో భారతదేశం, విదేశాలలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశోధనా సంస్థలు, ప్రఖ్యాత ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలలో కీలక పదవులను నిర్వహించిన అనేక మంది పూర్వ విద్యార్థులను కళాశాల తయారు చేసిందని తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. 25 సంవత్సరాల విద్యాసంస్థ చరిత్రలో ఇది ఒక ముఖ్యమైన మైలు రాయి అని, ఇది దాని ప్రయాణంలో మొదటి పావు శతాబ్దాన్ని సూచిస్తుందన్నారు. ఈ సందర్భంలో విద్యా సంస్థ మూడు అంశాలను అవలోకనం చేసుకోవాలని చెబుతూ మొదటది 25 సంవత్సరాల మైలురాయిని చేరుకున్నందుకు గుర్తు చేసుకోవటం, రెండవది, ఇప్పటివరకు ప్రయాణించిన మార్గాన్ని ప్రతిబింబించడం, మూడవదిగా భవిష్యత్తు కోసం ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవడం ముఖ్యమన్నారు. ప్రపంచాన్ని మార్చడానికి విద్యా సంస్థలు ఉపయోగించే అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అని భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం మాటలను ఆయన గుర్తు చేశారు. ఈ కళాశాలకు ఇది తన మొదటి సందర్శన అని, కళాశాల విద్యా సంబంధ విజయాలు, తరగతి గది భవనాలు, క్రీడలు, హాస్టల్లోని సౌకర్యాలు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న అత్యాధునిక మౌలిక సదుపాయాలు తనను అమితంగా ఆకట్టుకున్నాయని ప్రశంసించారు. కళాశాల అభివృద్ధికి స్కిల్-ఓరియెంటెడ్ ప్రోగ్రామింగ్ ల్యాబ్ ని స్థాపించడం, కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్న కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులను తాను అభినందిస్తున్నానన్నారు. 25 ఇయర్స్ ఆఫ్ శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ అనే పేరుతో కళాశాల సమగ్ర చరిత్రను ప్రదర్శించే పుస్తకాన్ని విడుదల చేయడంలో కళాశాల చొరవను అభినందిస్తున్నానన్నారు. ఈ పుస్తకం గ్రామీణ ప్రాంతంలో విద్యా సంస్థను స్థాపించడం, విద్యను పెంపొందించాలనే దృక్పథం, అభిరుచి, భావజాలాలు, దూరదృష్టి, అత్యాధునిక సౌకర్యాలతో ఇంజినీరింగ్ కళాశాలను నిర్మించడానికి దాని వ్యవస్థాపకులు సంవత్సరాలుగా చేస్తున్న నిరంతర కృషిని వెలుగులోకి తెస్తుందని అన్నారు. ఉన్నత విద్యలో, జాతీయ విద్యా విధానం-2020 విద్యకు సంబంధించిన వివిధ అంశాలపై విలువైన అంతర్దృష్టులు, సిఫార్సులను అందిస్తుందని, ఇందులో బహుళ విభాగాలు, సంపూర్ణ విద్య, సంస్థాగత స్వయం ప్రతిపత్తి, నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపన ద్వారా నాణ్యమైన పరిశోధనను ప్రోత్సహించడం వంటివి ఉన్నాయని తెలిపారు. జాతీయ విద్యా విధానం-2020 అనుకూలత, నాణ్యత, సమానత్వం, స్థోమత, జవాబుదారీతనం అనే మూలస్థంభాలపై ఆధారపడి ఉందని, ఇది తక్కువ అక్షరాస్యత స్థాయి, అధిక డ్రాపవుట్‌ల ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు హామీ ఇచ్చిందన్నారు. జాతీయ విద్యా విధానం-2020 ఉపాధ్యాయుల నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి, సాంకేతికత ఏకీకరణ, ఉన్నత విద్య అంతర్జాతీయీకరణ, పాలన, నియంత్రణ నిర్మాణాల పునర్నిర్మాణం, బహువిభాగ పాఠ్యాంశాలు, ఆకర్షణీయమైన మిళితం, బోధన, విశ్వసనీయమైన, మిశ్రమ మూల్యాంకనం, భారతీయ భాషలలో కంటెంట్ లభ్యత కోసం కూడా సిఫార్సు చేస్తుందని తెలిపారు. జాతీయ విద్యా విధానం-2020 సిఫార్సుల నిజమైన స్ఫూర్తితో, ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలను ప్రోత్సహించ డానికి, సామాజిక సవాళ్లను పరిష్కరించ డానికి స్థిరమైన పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి కళాశాల నిరంతరం కృషి చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ విద్యా విధానం- 2020 ముఖ్య లక్ష్యాలలో ఒకటి 2035 నాటికి ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి ని 50 శాతానికి పెంచడం అన్నారు. ఆర్థిక సర్వే 2022-23 డేటా ప్రకారం 2020-21లో దేశంలో సరాసరి 27.3 శాతం స్థూల నమోదు నిష్పత్తితో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో 37.2 శాతం ఉందన్నారు. దైనందిన జీవితంలో డిమాండ్లు, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి వీలు కల్పించే నాణ్యమైన విద్య, జీవన నైపుణ్యాలను విస్తరించడం ద్వారా యువతకు సాధికారత కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధతో ఉన్నత విద్యలో అందుబాటు, సమగ్రత, నాణ్యత, ఔచిత్యం, కలువుగోలుతనం వంటి అంశాలపై దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానం-2020 విద్యా వ్యవస్థపై దీర్ఘకాలిక, సానుకూల ప్రభావాన్ని తీసుకువస్తుందని, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాల వరకు వచ్చే 25 సంవత్సరాలకు దారితీసే 'అమృత్ కాల్' సమయంలో భారతదేశాన్ని నైపుణ్యం కలిగిన మానవశక్తికి ప్రపంచ కేంద్రంగా మారుస్తుందని అభిప్రాయపడ్డారు.



# పవన్ కల్యాణ్‌పై క్రిమినల్ కేసు



గుంటూరు : జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పై ఏపీ ప్రభుత్వం క్రిమినల్ కేసు దాఖలు చేసింది. రాష్ట్రంలో వాలంటీర్లకు వ్యతిరేకంగా ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారని, ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించారన్న ఆరోపణలతో గుంటూరు కోర్టులో క్రిమినల్ కేసు పెట్టింది. దీనిపై జిల్లా ప్రధాన న్యాయస్థానం విచారణకు స్వీకరించి.. 499,500, ఐపీసీ సెక్షన్ల కింద పవన్ పై క్రిమినల్ కేసుల్ని నమోదు చేసింది. అనంతరం దానిని నాల్గవ అదనపు జిల్లా కోర్టుకు బదిలీ చేయగా.. మార్చి 25న పవన్ కల్యాణ్ విచారణకు హాజరు కావాలని నాలుగో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శరత్ బాబు నోటీసులు ఇచ్చారు. గతేడాది జులై 9న ఏలూరులో నిర్వహించిన వారాహి యాత్రలో.. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. కేంద్ర నిఘావర్గాలు ఇచ్చిన సమాచారం మేరకు రాష్ట్రంలో సుమారు 29 వేల నుంచి 30 వేల మంది మహిళలు, యువతులు అదృశ్యమయ్యారని ఆరోపణలు చేశారు. వారిలో 14 వేల మంది తిరిగివచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు. మరి మిగతా అమ్మాయిల ఆచూకీ గురించి సీఎం ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. డీజీపీ కూడా దీనిపై సమీక్షించలేదన్నారు. జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన వాలంటీర్ల వ్యవస్థ కారణంగానే రాష్ట్రంలో అమ్మాయిలు అదృశ్యమవుతున్నారన్నారు.

వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి కుటుంబంలోని వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి.. ఒంటరి మహిళలే టార్గెట్ గా కొన్ని సంఘ విద్రోహశక్తుల ద్వారా వారిని అపహరిస్తున్నారని పవన్ కల్యాణ్ ఆరోపించారు.



## త్వరలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. త్వరలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. కాంగ్రెస్ పాలనలో మహిళలను మహాలక్ష్మిగా చూసుకుంటామని తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. జీతాలు సకాలంలో అందని ఆశా వర్కర్లు, అంగన్ వాడీ సిబ్బందికి జీతాలకు ఇబ్బంది లేకుండా చేస్తామని భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలతో ఇందిరమ్మ రాజ్యాన్ని సాకారం చేస్తామని పేర్కొన్నారు. ఇవాళ భద్రాచలం వచ్చిన భట్టి విక్రమార్క ఈ మేరకు ప్రకటన చేశారు.

## బీజేపీ తెలంగాణ నేత ఇంట్లో ఐటీ రైడ్స్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:బీజేపీ తెలంగాణ నేత అందెల శ్రీరాములు నివాసంలో ఐటీ సోదాలు జరుగుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ తరఫున మహేశ్వరం నుంచి శ్రీరాములు పోటీ చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతిలో 26 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. శ్రీరాములు పర్సనల్ అసిస్టెంట్ నివాసంతో పాటు శ్రీరాములు బిజినెస్ పార్ట్ నర్ ప్రతిమా రెడ్డి ఇంట్లో కూడా ఐటీ రైడ్ జరుగుతోంది. పోలీస్ సిబ్బంది సాయంతో వారి ఇళ్లకు చేరుకున్న ఐటీ అధికారులు.. ఉదయం నుంచి సోదాలు జరుపుతున్నట్లు సమాచారం.

## చట్టాన్ని ఉపేక్షిస్తే సహించం

# మా పాలన జనాభీష్టం

● ప్రజల సహకారంతో పథకాలను పరుగు పెట్టిస్తాం ● నానక్ రామ్ గూడలో తెలంగాణ స్టేట్ ఫైర్ సర్వీసెస్ హెడ్ క్వార్టర్స్ బిల్డింగ్‌ను ప్రారంభోత్సవ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ప్రమాదం జరిగినపుడు అందరికంటే ముందుండేది ఫైర్ డిపార్ట్ మెంట్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజల రక్షణ కోసం ఫైర్ సిబ్బంది ప్రాణాలకు తెగించి పోరాడుతారని,ప్రపంచంతో హైదరాబాద్ నగరం పోటీ పడుతోందన్నారు. ఆదివారం హైదరాబాద్ నానక్ రాం గూడలోని తెలంగాణ స్టేట్ ఫైర్ సర్వీసెస్ హెడ్ క్వార్టర్స్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో శాంతి భద్రతలు సరైన విధంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయన్నారు.హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అనువైన ప్రాంతం అని,గత ముప్పై ఏళ్లలో రాజకీయాలు ఎలా ఉన్నా హైదరాబాద్ నగర అభివృద్ధి కొనసాగింది అని ఆయన అన్నారు.హైదరాబాద్ నగర అభివృద్ధికి గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను కొనసాగిస్తూనే,మరింత ఉన్నతంగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటాం అని రేవంత్ రెడ్డి చెప్పారు.తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ తీసుకొస్తాం.త్వరలో 2050 మెగా మాస్టర్ ప్లాన్ తీసుకు రాబోతున్నాం.

అర్బన్, సెమీ అర్బన్, రూరల్ మూడు భాగాలుగా అభివృద్ధిని ముందుకు తీసుకెళతాం.ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలోని 25వేల ఎకరాల్లో హెల్త్, స్పోర్ట్స్, కాలుష్య రహిత పరిశ్రమలతో ఒక సిటీని ఏర్పాటు చేయబోతున్నాం.మెట్రో రద్దు కాలేదు. ప్రజలకు ఉపయోగపడేలా మెట్రో విస్తరణ చేయబోతున్నాం.ఫార్మా సిటీలు కాదు,ఫార్మా విలేజ్ లు ఏర్పాటు చేస్తాం.అపోహలు వద్దు.మా ప్రభుత్వానికి స్పష్టమైన విధానం ఉంది.మాకు మేమే మేధావులమని భావించం. అనుభవజ్ఞులు, నిపుణుల సలహాలతో ముందుకెళతాం అని ఆయన స్పష్టం చేశారు.గతంలో సృష్టించిన సమస్యలను పరిష్కరిస్తూ భవిష్యత్ ప్రణాళికలు రూపొందిస్తూ ముందుకెళతామని,ఆలోచించి నిర్ణయం తీసుకోవడం మా విధానం అన్నారుచట్టాన్ని ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పరిపాలన పరంగా, సంస్థగతంగా అనేక ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. అయినప్పటికీ వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలు తెలంగాణ అభివృద్ధి సంక్షేమ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.విధి నిర్వహణలో ఫైర్ సర్వీసెస్ సిబ్బంది ధైర్య సాహసాలను ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఈ శాఖకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని స్పష్టం చేశారు. సంఘాలు డిపార్ట్మెంట్ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. వివిధ పథకాలకు సంబంధించి పెద్ద ఎత్తున కసరత్తు జరుగుతున్నదని తెలిపారు.

## మంత్రి పొంగులేటి ఇంట వివాహ సందడి

వివాహంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు తదితరులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : రెవెన్యూ, హౌసింగ్. సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి వివాహ రిసెప్షన్ ఆదివారం ఖమ్మం జిల్లా కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో ఘనంగా జరిగింది.ఈ వివాహ రిసెప్షన్ హాజరై నూతన దంపతులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వం రావు, ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు శాసనసభ్యులు పాల్గొని ఆశీర్వదించడం జరిగింది.

## నిజామాబాదులో పసుపు బోర్డు

● కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం విన్నపం ● లేఖ రాసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, మరియు చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇటీవల ప్రధాన మంత్రి ప్రకటించిన జాతీయ పసుపు బోర్డును తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరటం జరిగింది. ఈ మేరకు కేంద్రానికి మంత్రి లేఖ రాశారు. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రంలో పసుపు బోర్డు ఏర్పాటు పసుపు రైతుల చిరకాల ఆకాంక్ష. గత పార్లమెంట్ ఎన్నికలలో పసుపు రైతులు పెద్ద ఎత్తున నిజామాబాద్ ఎం.పీ స్థానానికి నామినేషన్లు వేసి నిరసన తెలిపారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం స్పందించి పసుపు బోర్డు ఏర్పాటుకు స్పష్టమైన వాగ్దానం ఇచ్చి, తర్వాత 4 అక్టోబర్ 2023 నాడు పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. అందులో ఎక్కడ పసుపు బోర్డు ఏర్పాటు చేసే ప్రదేశంకాని, దానికి అవసరమయ్యే బడ్జెట్ ప్రతిపాదన కానీ లేకుండా కేవలం కమిటీ సభ్యుల నియామకమునకు సంబందించి మాత్రమే వివరాలను గెజిట్లో పేర్కొన్నారు.ఈ క్రమంలో కొత్తగా ఏర్పాటు అయిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్ర పసుపు రైతుల ప్రయోజనాలపై సంబదిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు ప్రయత్నాలను ముమ్మరం చేసింది. రాష్ట్రంలో పసుపు పండించే జిల్లాలలో నిజామాబాద్ జిల్లా ప్రధానమైనది. నిజామాబాద్ పసుపు రైతులు గత పది సంవత్సరాల నుండి పసుపు మద్దతు ధర కోసం మరియు జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వానికి క్రమం తప్పకుండా విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2019-20 సంవత్సరంలో 1,39,698 ఎకరాల విస్తిరణలో పసుపు సాగుకాబడి, 3,35,425 మెట్రిక్ టన్నుల పసుపు ఉత్పత్తి కాగా 2022-23 సంవత్సరానికి వచ్చే సరికి 56,174 ఎకరాల విస్తరణంలో పసుపు సాగుచేయబడి 173,610 మెట్రిక్ టన్నుల పసుపు ఉత్పత్తి జరిగినది. 2023-24 సంవత్సరంలో పసుపు సాగువిస్తీర్ణం 34,978 ఎకరాలు మాత్రమే. ఈ నేపథ్యంలో పసుపు రైతులను బలోపేతం చేయడం కొరకు, పసుపు ధరల స్థిరీకరణకు, పసుపుసాగు విస్తీర్ణం పెంచడానికి మరియు పసుపు అనుబంధ విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి ఎగుమతి అవకాశాలు పెంచడానికి పసుపు రైతులు కోరుకుంటున్నట్లుగా జాతీయ పసుపు బోర్డును తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసినట్లయితే పసుపు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

## రేవంత్.. సంకుచిత వ్యాఖ్యలు మానుకోవాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ఏర్పాటు తర్వాత చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే(ఎస్‌కేఎస్) వివరాలు ఒకే కుటుంబం దగ్గర ఉన్నాయంటూ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడడం తగదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఇకనైనా సంకుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. 2011లో యూపీఏ ప్రభుత్వం రూ.4,500 కోట్ల ఖర్చుతో దేశవ్యాప్తంగా కులగణన చేసినా, నివేదిక మాత్రం బయటపెట్టలేదని దుయ్యబట్టారు. ఆ వివరాలను గాంధీ కుటుంబం దాచిపెట్టుకుందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇప్పుడు బీసీల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి బీసీల వ్యతిరేకి అని, గతంలో పార్లమెంట్‌లోనే రాజీవ్‌గాంధీ బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడారని ఆరోపించారు. తలా తోకా లేకుండా ప్రవేశపెట్టిన తీర్మానంతో కులగణన ఎలా చేస్తారని నిలదీశారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు ఉంటుందన్న ఊహాగానాలపై అడిగిన ప్రశ్నకు కవిత ఆచితూచి స్పందించారు. పొత్తు అంశం గురించి చెప్పేంత స్థాయి తనది కాదని పేర్కొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ టికెట్ రేసులో కాంతం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:పెద్దపల్లి ఎంపీ సీటును సోనియాగాంధీ,రాహుల్, ప్రియాంక,సీఎం.రేవంత్ రెడ్డిలకు గిఫ్ట్‌గా ఇవ్వనున్నట్టు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం చెప్పారు.తెలంగాణలోని మూడు రిజర్వుడ్ పార్లమెంటు నియోజకవర్గాలలో రెండు సీట్లు మాదిగలకు ఇవ్వాలని ఆయన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షికి విజ్ఞప్తి చేశారు.పెద్దపల్లి పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో 68 శాతం మాదిగలు ఉన్నట్టు కాంతం వివరించారు.దీపాదాస్ సానుకూలంగా స్పందించినట్టు గజ్జెల కాంతం తెలిపారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ప్రజాసంఘాల జే ఏ సి పోషించిన పాత్ర, సకలజనులను సంఘటితం చేసి పోరాడిన తీరు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జికి కాంతం వివరించారు.ఈ సారి తనకు పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కేటాయిస్తే ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలుపొందగలనని గజ్జెల ధీమా వ్యక్తం చేసారు.దీపాదాస్ మున్షీకి కాంతం తన వినతి పత్రం అందజేశారు.

**తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్సికి విన్నపం**




## సేవాభావంతో విధులు నిర్వర్తించాలి

సిబ్బందికి టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ సూచన



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరలో సేవా భావంతో విధులు నిర్వర్తిస్తూ, భక్తులకు నాణ్యమైన, మెరుగైన సేవలు అందించాలని తమ సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) సూచించారు. అమ్మవార్లను దర్శించుకోవడానికే వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. వరంగల్ లోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ (జెడ్ఎస్టీసీ)లో ఆదివారం మేడారం జాతర టీఎస్ఆర్టీసీ సన్నద్ధత సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి మేడారం జాతరలో విధులు నిర్వర్తించేందుకు వచ్చిన అధికారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. జాతరలో సిబ్బందికి కేటాయించిన స్థానాలలో వారు మాత్రమే విధులు నిర్వహించేలా చూడాలని అధికారులకు సూచించారు. భక్తులకు నిస్వార్థమైన సేవలు అందించి... సంస్థకు మంచి పేరును తీసుకురావాలన్నారు. మేడారం జాతరకు మహాలక్ష్మి- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉంటుందని, సిబ్బంది దీనిని ఒక ఛాలెంజ్ గా తీసుకుని జాతరలో ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు. జీరో ఫెయిల్యూర్స్ తో పాటు యాక్సిడెంట్ ఫ్రీగా జాతర జరిగేలా ప్రతి ఒక్క సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రైవర్లు ప్రమాదాలకు అవకాశం కల్పించవద్దని, భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. మేడారం మహా జాతరలో దాదాపు 15 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని, వారికి వసతి సౌకర్యం, భోజన విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని అధికారులను ఆదేశించారు. మేడారం జాతరలో విధులు నిర్వర్తించే టీఎస్ఆర్టీసీ సిబ్బంది కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో రూపొందించిన టీ షర్ట్ లను సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఈడీలు ముని శేఖర్, కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, రఘునాథ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌కు అభినందనలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో పలు పదవులు స్వీకరించిన ప్రముఖులను పిసిసి సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సత్యం శ్రీరంగం అభినందించారు.తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన మల్కుడ్ రమేష్, సంకెపల్లి సుధీర్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చరణ్ కౌశిక్ యాదవ్, తూము వేణు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్

● కొనసాగుతున్న వలసల పర్వం
● అధికార పక్షంలోకి భద్రాచలం ఎమ్మెల్యే?
● వేగంగా పావులు కలుపుతున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల వేళ పార్టీలు వ్యూహాలు మార్చుతున్నాయి. మెజార్టీ సీట్లు సాధించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ కొత్త పథకాలు సిద్ధం చేస్తున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికల్లోనూ అత్యధిక సీట్లు సాధించటం ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. ఇదే సమయంలో ప్రత్యర్థి పార్టీల నేతల చేరికల పైన ప్రత్యేక ఫోకస్ చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇప్పుడు కాంగ్రెస్ లో చేరటానికి రంగం సిద్ధమైంది.

అధికార కాంగ్రెస్ ఆపరేషన్ బీఆర్ఎస్ ప్రారంభించింది. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇప్పుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్లో చేరబోతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హైదరాబాద్లో చర్చలు జరిగినట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ నియోకవర్గాలుండగా.. భద్రాచలంలో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది. గతంలో గులాబీ పార్టీలోనే ఉన్న తెల్లం వెంకట్రావు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రస్తుత రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి కాంగ్రెస్ లో చేరారు. కానీ, కాంగ్రెస్ లో ఆయనకు సీటు దక్కలేదు.దీంతో..వెంకట్రావు బీఆర్ఎస్ నుంచి టికెట్ ఆఫర్ రావడంతో వెంకట్రావు మళ్లీ బీఆర్ఎస్ గూటికి చేరారు. జిల్లాకు చెందిన మంత్రి పొంగులేటి అనుచరుడిగా ఉన్న వెంకట్రావు అసెంబ్లీ ఎన్నికల తర్వాత వెంటనే కాంగ్రెస్ లో చేరతారని ప్రచారం జరగగా.. ఆయన కొట్టిపారేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి రూ.10కోట్లు నిధులు కేటాయించింది. ఆ నిధుల వినియోగంపై జిల్లా ఇన్చార్జ్ మంత్రులకు అధికారం కల్పించింది. దీనికితోడు త్వరలో మార్కెట్ కమిటీలతో పాటు పలు నియామక కమిటీలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. ఈ నేపథ్యంలోనే తెల్లం కాంగ్రెస్ గూటికి చేరేందుకు ఆసక్తితో ఉండటంతో త్వరలోనే పార్టీలోకి ఆహ్వానించాలని కాంగ్రెస్ నేతలు నిర్ణయించినట్లు సమాచారం.లోక్సభ ఎన్నికలకు ముందే వెంకట్రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉందని సమాచారం. అయితే తెల్లం వర్గీయులు మాత్రం తమ ఎమ్మెల్యే బీఆర్ఎస్ లోనే కొనసాగుతారని,పార్టీ మారే అవకాశం లేదని స్పష్టం చేస్తున్నారు. వెంకట్రావు చేరటం ద్వారా ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ కు ప్రాతినిధ్యం లేకుండా చేయాలనేది మంత్రి పొంగులేటి లక్ష్యంగా కనిపిస్తోంది. దీంతో, ఎమ్మెల్యే వెంకటరావు పార్టీ మార్పు పైన ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది వేచి చూడాలి.

# మెగా డీఎస్సీని స్వాగతిస్తున్నాం

● సీఎం రేవంత్ అధికారులపై ఆధారపడటం మంచిది కాదు ● ఉపాధ్యాయ, నిరుద్యోగ, ఉద్యోగ సంఘాలతో చర్చలు జరుపాలి ● మూసివేసిన 6వేల ప్రభుత్వ పాఠశాలలను తెరిపించాలి
● సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో మెగా డీఎస్సీని నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు ఆదివారం సీఎం రేవంత్‌కు బహిరంగ లేఖ రాశారు. జాతీయ బి.సి సంక్షేమ సంఘం క్రింది విషయాన్నీ ప్రభుత్వం దృష్టికి తెసుకువస్తుంది. పరిశీలించి తగు చర్యలు తీసుకొని తగు ఆదేశాలు జారి చేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెగా డీఎస్సీ ప్రకటించడం హర్షించ దగ్గ విషయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీచర్ పోస్టులు సంఖ్య విషయంలో అధికారులు ఆధారపడకుండా నిరుద్యోగుల సంఘాలు, ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిపి చర్చలు జరపాలని కోరారు. మెగా డీఎస్సీ ప్రకటించక ముందే నిరుద్యోగ సంఘాలు, బి.సి సంఘాలు, ఉపాద్యాయ సంఘాలలో చర్చలు ఈ క్రింది అంశాలను పరిగణలోకి తీసుకొని ఖాళీలు నిర్ణయించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. గత 10 సంవత్సరాల కాలం నుంచి దాదావు 6వేలకు పైగా పాఠశాలలు మూసివేశారు. వీటిని కొనసాగించాలి. టీచర్ పోస్టులు భర్తీ చేయాలి. టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో 16 వేల పాఠశాలలో ఇంగ్లీష్, మథ్స్, సైన్స్ పాఠాలు చెప్పేవారు లేరు. విద్యార్థులుకు ఈ సబ్జెక్టులో విషయ పరిజ్ఞానం లేక చదువులల్లో వెనుకబడి పోతున్నారు. దీనిలో బేసిక్ విషయ పరిజ్ఞానం లేక జాతీయ పరీక్షలలో పోటీలో ఇంజనీరింగ్, మెడిసిన్, తదితర పోటీపరీక్షలలో ఇతర రాష్ట్రాలతో పోటీ పడలేకపోతున్నారు. అలాగే 10వేలమంది సెకండరీ గ్రేడ్ టీచర్ల స్కూల్ టీచర్లకు అసిస్టెంట్ ప్రమోషన్లు ఇస్తే ఇంకో 10వేల పోస్టులు వస్తాయి. ఇంకొక వైపు అన్నీ అర్హతలు గల 16 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగం లేక తమ శక్తి యుక్తులు వృదా అవుతున్నాయి. వీరి శక్తి యుక్తులు సమాజాభివృద్ధికి ఉపయోగించవలసిన అవసరం ఉంది. టిచర్ పోస్టుల భర్తీని నిరుద్యోగులకు ఉద్యోగం ఇస్తున్నామనే బడ్జెటు ఖర్చు అవుతుంధని కోణంలో చూడరాదు. ఈ టిచర్ల ద్వారా భావి భారత పౌరులైన భాలలను తీర్చిదిద్ది ఈ సమాజానికి ఉపయోగపడే గొప్ప వారికి తయారు చేస్తామన్నామనే కోణంలో చూడాలి. పూర్తీ స్థాయి టిచర్ పోస్టులు భర్తీ చేస్తే ప్రభుత్వ పాటశాల వ్యవస్థను బలోపేతం చేస్తే విద్యాప్రమాణాలు పెరిగి విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప నైపుణ్యం గల మానవ వనరులుగా సమాజాభివృద్ధికి తోడ్పడుతారు. విద్యార్థులను తీర్చిదిద్దితే, వారిలో ఉన్న సృజనాత్మక శక్తి, తెలివి తేటలకు సాన పెడితే గొప్పఇంజినీర్లు, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, సంఘ సంస్కర్తలుగా విలువ గల రాజకీయ నాయకులుగా తయరవుతారు. అప్పుడు దేశ శీఘ్ర గతిన అభివృద్ధి చెందుతుంది.వాస్తవంగా ఎన్ని ఖాళీలు యున్నవి లెక్కించాలని, గత 10 సంవత్సరాల కాలంలో ఎంత మంది రిటైర్ అయ్యారు? ఎంత మంది ప్రమోషన్లు పొందారు. ఇతర కారణాలతో ఎన్ని ఖాళీలు ఏర్పడ్డాయి. లెక్కించి భర్తీ చేయాలని లేఖలో కృష్ణయ్య కోరారు.

## సమగ్ర కులగణన చట్టాన్ని తీసుకు రావాలి

గుజ్జ సత్యం జాతీయ ఉపాధ్యక్షులు జాతీయ బిసి సంక్షేమ సంఘం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సమగ్ర కులగణన తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని ఇదే సమయంలో అన్ని రాజకీయ పార్టీలు ఈ తీర్మానానికి మద్దతు తెలుపడం హర్షనీయమని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం తెలిపారు.. ఆదివారం కాచిగూడలో ఏర్పాటు చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం కేంద్ర కోర్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ప్రభు త్వం ప్రవేశపెట్టిన తీర్మానం అస్పష్టంగా ఉందని తీర్మానం కాకుండా దీనికి జ్యూడిషల్ కమిషన్ లేదా ప్రత్యేకమైన బిల్లు ప్రవేశపెడితే తెలంగాణ ప్రజానీకానికి మరింత ఉపయోగంగా ఉండేదన్నారు.. తెలంగాణలో ప్రభుత్వం మారినా నేటికీ బీసీలపై అవకాశాలపరంగా వివక్ష కొనసాగుతూనే ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.. గత ప్రభుత్వంలో బీసీలకు నాలుగు మంత్రి పదవులు దక్కగా కాంగ్రెస్ పాలనలో నేడు కేవలం రెండు మంత్రి పదవులు మాత్రమే బీసీల చేతుల్లో ఉన్నాయన్నారు. బీసీలకు కూడా ఉపముఖ్యమంత్రి పదవి దక్కాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తామన్న కులగణకుకు చట్టబద్ధత లేకపోవడంవలన ప్రజాధనం నిష్ప్రయోజనమయ్యే అవకాశముందన్నారు. అసెంబ్లీ తీర్మానం కంటే సమగ్ర కులగణనను చట్టం చేయడం మరింత మెరుగైన విధానం అని గుజ్జ సత్యం తెలిపారు. బీసీ సంక్షేమ పథకాలకు కావాల్సిన 20 వేల కోట్లకు గాను కేవలం 8000 కోట్లను మాత్రమే బీసీ సంక్షేమానికి కేటాయించడం ఏ మేరకు సబబు అని ప్రశ్నించారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చౌటుపల్లి సురేశ్, తెలంగాణ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జలపల్లి కిరణ్, గ్రేటర్ ఉపాధ్యక్షుడు పండరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 19 ఫిబ్రవరి 2024

suryaeditpage@gmail.com

## ప్రేమంటే



ప్రేమంటే...
మనిషికి దేవుడిచ్చిన బహుమానం
మనిషిని మనిషిని బంధించే మంత్రం
కలిమిలో లేమిలో కలిసి ఉండే భాగ్యం
ఎదుటి వ్యక్తిని సంస్కరించే ఆదర్శం
నవమాసాలు మోసి
కన్నబిడ్డపై తల్లి ప్రేమ
బిడ్డ పోషణకొరకు పగలుపగలు రాత్రి
కష్టపడే తండ్రి ప్రేమ
కష్టంలో నష్టంలో నేను ఉన్నాననే
స్నేహితుని ప్రేమ
ఒకే కొమ్మకు పూచిన పూలలాగ
సోహోదర ప్రేమ
కుటుంబమనే కుటీరంలో
వెదజల్లబడిన ప్రేమ
ఎన్నో ప్రేమకథలు
రోజు క్రొత్తగా పుదుతూనే ఉంటాయి
ఆరంభం ఎక్కడో
అంతం ఎక్కడో
కొన్ని ప్రేమలు తాత్కాలికం
కొన్ని ప్రేమలు స్వార్థపూరితం
కొన్ని ప్రేమలు అజరామరం
కొన్ని ప్రేమలకు కాలంతో లేదు
సంబంధం
నీవు చంద్రునివి
నేను వెన్నెల
నీవు ఒంటరి బాటసారి
నేను నీ మజిలీ
నీవు మేఘం
నేను మెరుపు
నీవు సరోవరం
నేను తామర పుష్పం
నీవు విరబూసిన వనం
నేను పురివిప్పిన మయూరం
నీవు నరుడు
నేను నారి
నీవు ఒక సగం
నేను ఒక సగం
జగానికి నిండుదనం
ప్రేమ ఒక్కరోజుకు కాదు పరిమితం
మనసు ఉంటే రోజు జరుపుకుందాం
ప్రేమ పండుగ

**అరుణ డేనియల్**
**9000606889**

## అమర భాష




పల్లవి :
కోయిలలా పాడుదాం... కూచిపూడి
ఆడుదాం
ఆంధ్ర భాష ఆదరించి అమ్మరుణం
తీర్చుదాం
తెలుగు భాష మన ఉనికి
తెలుగు ఆశ భవితకీ
తెలుగు భాష మాట్లాడి
వెలుగు పంచు సూర్యుడై
ప్రేమ పంచు చంద్రుడై...

చరణం :1
తెలుగు జాతి పౌరుషమే చాటి చెప్పినట్టి భాష
తెలుగు వాడి వాణి విశ్వవాణియైనట్టి భాష
మన భాషే మకరందం
మన యాసే సుమగంధం
మన అక్షర సౌందర్యం మన రక్షణ కౌశల్యం
యాభై ఆరు అక్షరాల ఆంధ్ర భాష సౌధం
పదహారు కళల శోభిల్లే జాబిల్లి చందం

చరణం :2
మన ఆహారం ఆహార్యం సంప్రదాయ బద్ధం
మన ఆచారం వ్యవహారం వైవిధ్యభరితం
మన పండుగలు ఘన చరితలు
ఎంతో ప్రత్యేకం
మన ఆత్మీయ ఆతిథ్యం అవనిలో అద్భుతం
మన మాటే కమనీయం మన ఆటే
రమణీయం
మన బంధాలు బాంధవ్యాలు జగతికే ఆదర్శం

చరణం :3
ఆదికవి నన్నయ తీర్చి దిద్దినట్టి భాష
నన్నెచోడుని కవితలో
జానుతెలుగైన భాష
రాజరాజ నరేంద్రుని రాజ్యమేలిన భాష
శివకవుల యుగాన శివతాండవమైన భాష
ఆముక్త మాల్యదలో
అచ్చతెలుగు అమృత భాష
అష్ట దిగ్గజాలతో అలరారిన అమర భాష


**గుండాల నరేంద్ర బాబు 9493235992**

## జ్ఞాపకాల సెల్ఫీ

మది మొబైల్లో
ఎన్ని జ్ఞాపకాల సెల్ఫీలో
బాల్యంలో క్లిక్ చేసిన
మరుపురాని అందమైన
అమాయక చిత్రాలే ఎక్కువ...!!
గమ్యం దూరమో
బతుకు తీరమో
మరేమీ లేదా మనసులకి
నవ్వులు మాత్రమే తెలిసిన
అద్భుతమైన దృశ్యాలవి...!!
పేదరికం పెద్దరికం
అసలేమీ తెలియని
అచ్చమైన స్వచ్ఛమైన
పసితనపు పచ్చదనాలవి...!!
గోళీలాట చప్పుళ్ళు
బొంగరాల తిరుగుళ్ళు
అగ్గిపెట్టెల ఫోన్లు
పరుగులతో తిరిగే
తాటాకు ఫ్యాన్లు
ఇప్పటికీ వినిపించే
స్మృతుల రింగ్ టోన్లవి..!!
మనసు మెమరీలో
అన్నీ మట్టి చిత్రాలేనేమో
ఆలోచనలు కురిసినప్పుడల్లా
అదే మట్టి పరిమళం
గుండెను తాకుతోంది...!!
అప్పటి సెల్ఫీలోని
కొన్ని ముఖాలు
ఇప్పుడు లేవని తెలిసినప్పుడు
కనుల టచ్ స్క్రీన్ మాత్రం
మసకబారిపోతుందేమిటో...!!

**యు.ఎల్.ఎన్.సింహా**
**7702280542**

## నీ నగవు



సఖీ!
స్వచ్ఛమైన మనసుతో
మంచితనపు సుగంధాలు
విరజిల్లుతూ,
పువ్వులలోని ...
సున్నితత్వం
మకరందంలోని మాధుర్యం
కలగలిసిన మాటలతో
కొలవలేనంత ప్రేమను పంచే
నీ ...
చిరునగవుజి
గగనంనుండి జాలువారే
స్వాతి చినుకంత స్వచ్ఛం.

జాబిలి సైతం చిన్నబోయేలా,
చుక్కలు చెలిమికి చేయి చాచేలా,
స్నేహపు దివ్వెని వెలిగిస్తూ
సంతోషాన్నందించే నీ దరహాసం
ఒడిసిపట్టుకోలేని
ఆణిముత్యాల హారం.


ఈర్ష్య,అసూయల మరకలు లేని
తెల్లందనాల సామ్రాజ్యం నీది.
నా ఈ జీవితానికి అపురూపవరం
నీ నవ్వు.
అదే నాకు సంజీవని.

**వేమూరి శ్రీనివాస్**
**9912128967**

# వేదం సర్వ జనీనం, సర్వ కాలీనం, సనాతనం, పురాతనం, మహత్తమం,
# మానవజాతికి పరమాత్మ ప్రసాదించిన తొలి అక్షర గ్రంథం వేదం



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**



## ఋగ్యజుస్సామాథర్వ వేదాల సారం-12

'వేదం మానవజాతికి పరమాత్మ ప్రసాదించిన తొలి అక్షర గ్రంథం. వేదం విషయంలో శ్రద్ధ కావాలి. శ్రద్ధ కలవాడికి జ్ఞానం లభిస్తుంది. వేదాధ్యయనానికి విధి నిషేధాలు లేవు. తిట్టడానికీ కూడా వేదం చదవనూవచ్చు. అభ్యంతరం లేదు. వేదం రామాయణం, భారతాదుల లాంటి కథా కావ్యం కాదు. వేదం కర్మ సాహిత్యం. చదవడం కొద్దిగా కష్టం అనిపిస్తుంది. చదివినవే మళ్లీ చదవాల్సి రావచ్చును. ఒక్కొక్కసారి విసుగు కూడా కలగవచ్చును. ఇది జీవితం లాంటిది. జీవితంలో చేసిన పనులే చేసేది, అప్పుడప్పుడూ విసుగు కలుగుతుంది. వేదంలో వర్ణ వ్యవస్థను గురించిగాని, కులమతాలను గురించిన జాడలు కాని అంతగా కనిపించవు. వేదంలో ఎక్కడా వేదాధ్యయనం కొందరికి మాత్రమే పరిమితమైనట్లుగాని, కొందరిని నిషేధించినట్లు గాని, లేశ మాత్రం లేదు. అలాంటి ఆధారమే కనిపించదు. వేదం ఎండలాంటిది. వెన్నెల లాంటిది. గాలి లాంటిది. నీరు లాంటిది.'

'వ్యర్థజీవి నరకం చూస్తాడు. సార్థక జీవికి అమృతం లభిస్తుంది. వేదం, జీవితం రెంటిలోనూ కష్టం తప్పక ఫలిస్తుంది. వేదం వైరాగ్యం బోధిస్తుంది అనేది కేవలం అపప్రథ. వేదం జీవిత విరాట్ స్వరూపాన్ని దర్శనం చేయిస్తుంది. జీవితం విశ్వరూపి. జీవితానిది విరాట్ స్వరూపం. దాన్ని దర్శించగలగాలి. కష్టమే మరి! వేదం దర్శనం చేయిస్తుంది. వేద, వేదాంతాలు సార్థక జీవితాన్ని ప్రభోధిస్తున్నాయి. జీవిత సుధను అందిస్తున్నాయి. వైరాగ్యం బోధించినా జీవన గమనానికే ఉపదేశిస్తున్నాయి. వేదవేదాంగాలను వయస్సు మళ్లినవారూ, చావు దగ్గర పడ్డవారూ మాత్రమే చదవాలనడం పిచ్చి మాట. వాటి నిండా జీవితం పరచుకొని ఉంది. బతకాల్సిన వాళ్లు చదవాలి. యువతీయువకులు చదవాలి. వాటిలో వాళ్లు నేర్చుకునేవి చాలా ఉన్నాయి. వయసు మళ్లినవారు నేర్చుకోవాల్సినది ఏముంటుంది? అయినా జ్ఞానతృష్ణ తీరనివారికి భారత తాత్త్వికత కల్పతరువు. వేదం ఒక పూదోట. ఇంట్లో పెట్టుకుంటే పరిమళిస్తుంది'.

'వేదం సనాతనము, పురాతనము, మహత్తమము, పవిత్రము, విశాలము, గహనము. ఉపమానానికి అందనిదే వేదం. వేదం అనే పదం ఒక్కటే కాని అది అనంతం. ఈ అనంత వేదాన్ని ఆరాధించిన, ఆరాధించుతున్న, ఆరాధించనున్న వారు అనేకానేకులు. ఒక్క సూర్యుడే ఒక్కొక్క పరిశోధకునికి ఒక్కొక్క రీతిగా కనిపించును, ఒక్క వేదం అనేది లెక్కకు మించిన పరిశోధకులకు లెక్కకు మించిన రీతిగా కనిపించును. వేదాన్ని పరిశీలించిన, వ్యాఖ్యానించిన, విమర్శించిన వారు అనేకులు. వీరిలో వేదాన్ని అధ్యయనం చేసి సద్విమర్శలు, దుర్విమర్శలు చేసినవారు ఉన్నారు. అధ్యయనం చేసి దుర్విమర్శ చేసినవారిని అధ్యయనమే ఖండించవచ్చును. కాని వేదాన్ని అధ్యయనం చేయకుండానే దాన్ని గురించి ఒక అభిప్రాయానికి వచ్చి దుష్ప్రచారం చేసిన వారిని ఖండించడం అసంభవం. ఎందుకంటే వారెవరో తెలియదు. వారు ఏ ఆధారంతో అపోహలు కలిగించారో అంతకంటేతెలియదు'.

'వేదాన్ని గురించి అవ్యాఖ్య, కువ్యాఖ్య చేసే వారు రెండు రకాలు. ఒకరేమో, సనాతనములం అనిపించుకోవాలని అనుకునే స్వప్రయోజనపరులు. వీరు వాస్తవానికి సనాతనులు కారు. సనాతన ముసుగు వేసుకున్నవారు. వేదం వారి స్వంత ఆస్తి అని భావించువారు. వీరికి ఏమీ తెలియదు. ఇక పోతే, సర్వం వేదాల్లోనే ఉన్నదనే వారు రెండో రకం. ఆధునికులం అనిపించుకోవాలనే ఉబలాటం ఉన్నవారు వీరు. వీరు వేదాన్ని పనికిరానిది గానూ, ఏదో ఒక వర్గానికి ఉపయోగ పడేదనే వారుగానూ ఉంటారు. వేదం మానవుని మహిమాన్వితుడిగా దర్శించేది. మానవుని ఒక్కొక్కసారి దేవతలను మించినవారిగా చేసింది'.

'వేదాధ్యయనం అంటే వల్లించడం మాత్రమేనా? చాలామంది ఈనాటికీ అదే అనుకుంటున్నారు! వేదానికి సంబంధించిన కొన్ని కర్మల మంత్రాలు వల్లించి వేదం చదివామంటున్నారు. వేదం చదివామన్న కొందరికి అక్షరాలు సహితం రాకున్నవి. వేదం చెప్పేవారికి ఇది శ్రుతి అనీ, చదవాల్సిన అవసరం లేదనే దురభిప్రాయం నేటికీ ఉంది. వేదం చదివి అర్థం గ్రహించినవారికి శుభాలు కలుగుతాయి. పాప విముక్తుడు అవుతాడు. జ్ఞానం కలుగుతుంది. స్వర్గం లభిస్తుంది. వేదానికి అర్థం తెలుసుకోరాదు అన్న వారున్నట్లే, అర్థం మాత్రం తెలుసుకుంటే చాలును అనే వాళ్లూ ఉన్నారు. వేదం సస్వరంగా నేర్చుకొని అర్థం తెలుసుకొన్న వాడే వాస్తవంగా వేదం చదివినవాడు. అయితే వేదం వల్లించడం దోషం కాదు. అర్థం మాత్రం తెలుసుకోవడమూ తప్పు కాదు. రెండూ కలవడం ఉత్తమం'.

'వేదంలోనే సమస్తం ఉంది. వేదంలో లేనిది ఏదీ లేదు, ఆధునిక ఆవిష్కయలన్నీ వేదంలోనే ఉన్నాయని నమ్మే వర్గం ఒకటుంది. వేదంలో ఏమీ లేదు, అంతా ఛాదస్తం, అనేది ఒక వర్గం. ఒక వర్గపు ప్రయోజనాల కోసమే రచించబడింది అనేది మరొక వర్గం. విచిత్రం ఏమంటే ఈ రెండు వర్గాలవారూ వేదాన్ని చదివిన వారు కాదు. వీరు ఎవరో ఒకరి వ్యాఖ్యల మీద ఆధారపడిన వారు! అందుకే ముందు వేదం చదవాలి. తరువాతనే వ్యాఖ్యానించాలి. వేదంలో వర్ణ వ్యవస్థను గురించిగాని, కులమతాలను గురించిన జాడలు కాని అంతగా కనిపించవు. వేదం అనగానే వైరాగ్యం అనే ఒక అపార్థం అర్థంగా బహుళ ప్రచారంలోకి వచ్చింది. వాస్తవ సత్యం ఏమంటే వేదంలో జీవితం, బ్రతకడం, ఆనందించడం ఉన్నది తప్ప వైరాగ్యం అన్న పదమే కనిపించదు. వేదం సాంతం ఇహలోకాన్ని గురించే చెప్పింది. అక్కడక్కడ స్వర్గ ప్రస్తావన ఉంది.'

'సకల వేదాల రసం సామము అని అంటారు. వేదాల్లో సామ వేదాన్ని, దేవతలలో ఇంద్రుడిని, ఇంద్రియాలలో మనస్సును, ప్రాణులలో చైతన్యాన్ని గొప్పగా చెప్పడం జరిగింది శ్రీమద్భగవద్గీతలో. వేదాల్లో సామవేదం, యజుర్వేదంలో శతరుద్రియం శ్రేష్టమని మహాభారతంలో ఉన్నది. ఛాందోగ్యంలో వాణి యొక్క రసం ఋక్కు అనీ, ఋక్కు యొక్క రసం సామం అనీ, సామం యొక్క రసం గానమనీ చెప్పారు. సామవేదమే వేదాలకు తలమానికమని మహర్షులు, తానే స్వయంగా సామ వేదాన్నని కృష్ణ పరమాత్మ ప్రవచించారు. నాలుగు వేదాలలో పరిమాణంలో అన్నిటికన్నా చిన్నది సామవేదం. ఋగ్వేదంలోని మంత్రాల సంఖ్య 10,580బీ శుక్ల యజుర్వేదంలో 1975బీ కృష్ణ యజుర్వేదంలో 2198బీ అథర్వ వేదంలో 5977 కాగా సామ వేదంలోని మంత్రాల సంఖ్య కేవలం 1875 మాత్రమే! వాటిల్లోనూ 1504 ఋగ్వేద మంత్రాలు కాగా 99 మాత్రమే కొత్తవి. 272 పునరుక్తాలున్నాయి'.

'సామ వేదంలో రెండు భాగాలున్నాయి. ఒకటి పూర్వార్చిక, ఇంకోటి ఉత్తరార్చిక. మొదటి దాంట్లో 4 అధ్యాయాలు, రెండో దాంట్లో 21 అధ్యాయాలు ఉన్నాయి. సామవేదం పరిమాణానికి చిన్నదే కాని, ప్రభావానికి గొప్పది. సామవేదపు కూర్పు ముద్దుగానూ, ముచ్చటగానూ, అందంగానూ ఉంది. పూర్వార్చిక లోని అధ్యాయాలను దేవతల పేర్ల మీదనే విభజించడం జరిగింది. ఇది ఉపాసనకు ఎంతో సులభం. ప్రతి అధ్యాయం ఖండాలుగా విభజించడం జరిగింది. ప్రతి ఖండానికీ మంత్ర సంఖ్య నియమం లేకున్నా సాధారణంగా పది మంత్రాలుంటాయి. ఉత్తరార్చికలో 21 అధ్యాయా లున్నాయి. ప్రతి అధ్యాయానికి ఖండాలున్నాయి. ప్రతి ఖండానికి "తృచ" లు ఉంటాయి. వీటికి మంత్ర సంఖ్యా నియమం లేదు. ఒక్కొక్కసారి "తృచ" ఒక మంత్రంతోనే ముగుస్తుంది. ఎక్కువ "తృచ" లు మూడు మంత్రాలతో ముగుస్తాయి. ఇవి ఉద్గాతలకు అనుకూలంగా, గానానికి అందంగా, సుందరంగా, మధురంగా ఉంటాయి'.

'సామ వేదంలో యజ్ఞయాగాది క్రతు నిర్వహణ, విధి, పశుహింస లాంటివి కనిపించవు. ఇది అహింసా విధిగా, కేవలం ఉపాసనగా కనిపిస్తుంది. యజుర్వేదంలోలాగా ఒకరికి హాని కలిగించే మంత్రాలు కాని, ప్రయోగాలు కానీ కనిపించవు. సామవేద మంత్రాలు కేవలం దేవతలను స్తుతిస్తాయి. వారి గుణగణాలను వర్ణిస్తాయి. ఉపాసకులకు శాంతి సౌభాగ్యాలను అర్థిస్తాయి. కొన్ని మంత్రాలు ఫలాపేక్ష రహితాలు. కేవలం దేవతల గుణగణాల్ని స్తుతిస్తాయి. మానవునికి శాంతి, సౌభాగ్యం, సుఖం, ఆనందం కలిగించేది సామవేదం.'

'సామవేదమే భారత సంగీత శాస్త్రానికి మూలం అవుతుంది. భారతీయ సంగీతం సామగానంతోనే మొదలైంది. వేదాన్ని స్వర రహితంగా ఉచ్చరించడం నేర్పడానికి ఒక సమగ్ర శాస్త్రం ఉంది. దానిని "శిక్ష" అం టారు. స్వర మండలంలో ఏడు స్వరాలు, మూడు గ్రామాలు, ఇరవై యొక్క మూర్ఛనలు, నలభై తొమ్మిది తానాలు ఉంటాయి. సామగానానికి పది రకాల గుణ వృత్తులు చెప్పబడ్డాయి. సామగానం నాలుగు విధాలని చెప్పడం జరిగింది. అవి వరుసగా: గ్రామగృహగానం, అరణ్యక గానం, ఊహ గానం, ఊహ్య గానం. సామ గాయకుడు ముందు ప్రణవాన్ని, తరువాత గాయత్రిని ఉచ్చరించి సామగానం ప్రారంభించాలి. అతడు అంగుళులు చాచి స్వరమండలం ఆలాపించాలని శిక్షా శాస్త్రం బోధిస్తున్నది'.

'వేదం భగవంతుని వాక్కు. భగవంతుడు, పరాత్పరుడు, ఈశ్వరుడు ఒక్కడే! నా ద్వితీయం, అంటే, రెండవ వాడు లేడు. సమస్త చరాచర ప్రకృతికి, సృష్టి, స్థితి, లయకారుడు అతడే! అతని వాక్కునకు, వేదానికి జరామరణాదులు లేవు! వేదానికి దేశాల హద్దులతో, మతాలతో, వర్ణాలతో, కులాలతో ప్రమేయం లేదు. అదితి భూమి. అది అవిభాజ్యం. వేదం సమస్త మానవాళికి జీవితం, నీతి, ధర్మం నేర్పింది. వేద ధర్మమే క్రీస్తు పూర్వపు మహా నాగరికతలకు కారణం. పారిశ్రామిక విప్లవం వచ్చి మనిషిని మరగా మార్చే దాకా సమస్త ప్రపంచం గ్రామ జీవితమే! ఆ జీవితం ఏర్పరిచింది వేదమే! వేదమే! వేదం సమస్త భూమండలాన్ని గురించి చెప్పింది. వసుధైవ కుటుంబం అన్నది'.

'ఏ ప్రాణినీ హింసించకు అంటుంది వేదం. పశుపక్ష్యాదులను, వృక్ష లతా గుల్మాదులను, క్రిమి కీటకాదులను హింసించ రాదు. పృథివి, అప్, తేజో, వాయు, ఆకాశాలు పంచ భూతాలు. భూతం అంటే ప్రాణం ఉన్నది అని అర్థం. అందువలన పంచ భూతాలను సహితం హింసించరాదు. "అమ్మా! భూమీ! నిన్ను త్రవ్వక తప్పడం లేదు. బాధ కలిగిస్తున్నాను. మన్నించు. మళ్లీ పూడుస్తాను" అని నేలను త్రవ్వుతారెవరైనా. "వృక్ష శాఖా! నిన్ను వర్షం కొరకని నరుకుతున్నాను" అని అంటారు. వేదం అందరికీ తెలియక పోవచ్చు. వేదం సంప్రదాయం మాత్రం అందరికీ తెలుసు.'

'ఇప్పటికీ పల్లెల్లో నేల త్రవ్వేప్పుడూ, చెట్టు కొట్టేప్పుడూ మొక్కుతారు. వేదం మానవత, ప్రేమ, కరుణ, దయ, అహింసలను బోధించింది. అధ్వరం అహింసా యజ్ఞం! బుద్ధుడి అహింసకు మూలాలు వేదంలో ఉన్నాయి. క్రీస్తు, గౌతమ బుద్ధుడి అహింస, కరుణలనే అవలంభించాడు. ప్రచారం చేశాడు. క్రైస్తవం అభినవ బౌద్ధమే! అన్యం కాదు. బౌద్ధం నుంచి క్రైస్తవం వచ్చింది కాబట్టి క్రైస్తవపు మూలాలు సహితం వేదం లోనివే! ఇక ఇస్లాం అంటే శాంతి, వినయం, క్షేమం. ఇస్లాం మీద క్రైస్తవ ప్రభావం ఉన్నది కాబట్టి ఇస్లాం మూలాలు సహితం వేదం లోనివే! మహాత్ముడి శాంతి, సామరస్యం, అహింస, గ్రామ స్వరాజ్యం అన్నీ వేదం నుండి నడచి వచ్చినవే!'.

**(డాక్టర్ దాశరథి రంగాచార్య వేద సంహితల ఆధారంగా)**


# ఆధునిక బాలల కోసం 'ఆఫ్ లైన్' కథలు

ఒకప్పుడు పిల్లలు కథలు వింటూ హాయిగా నిద్రపోయే వాళ్ళు .ఎంతో ఆసక్తిగా వినడానికి శ్రద్ధ చూపేవారు. పెద్దవాళ్లు కూడా పిల్లలకు రోజు ఏదో ఒక కథ చెప్పి నిద్దుర పుచ్చే వాళ్లు. కానీ నేడు కాలం మారిపోయింది. కథలు చెప్పేవారు కరువైపోయారు. ఉమ్మడి కుటుంబాలన్నీ నేడు కనుమరుగైపోయాయి. మరి అలాంటి పెద్దలు చెప్పినచక్కటి కథలను మళ్లీ పిల్లల కోసం బాల సాహిత్య కారులు మంచి మంచి కథలు రాస్తున్నారు అనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. పక్షులు, జంతువులు మొదలగు వాటితో మాట్లాడిస్తూ చక్కటి సందేశాన్ని ఇచ్చేటటువంటి కథలు చాలా ఉన్నాయి. పిల్లల స్థాయికి దిగి వారికి అర్థమయ్యే విధంగా వారిలో మంచి ప్రవర్తనను పెంపొందించేటట్లు బాల సాహిత్యంలో కవులు రచనలు చేస్తు న్నారు. అందులో వర్ధమాన కవులు ముదంజలో ఉన్నారు.

బాల సాహిత్యంలో చక్కటి కథలను రాస్తున్నటువంటి యువ కిరణం ముక్కామల జానకి రామ్ గారు. వృత్తి రీత్యా తెలుగు పండితులైన వీరు ప్రతిరోజు పిల్లలతో గడపడం, పిల్లల్ని అభిమానించే తత్వం కలిగిన వీరు కథలను రాయడం మాత్రమే కాదు. తన విద్యార్థుల చేత చక్కటి కథలను రాయిస్తూ బాల రచయితలుగా. తీర్చిదిద్దుతున్నారు. మొత్తం 22 కథల తో ఆధునిక బాలల కోసమే "ఆఫ్ లైన్" కథల సంపుటి జానకిరామ్ గారు వివ రించారు. ఈ కథలు ఆద్యంతం ఆసక్తి కరంగా ఆలోచన రేకెతిస్తూ చక్కటి సం దేశాన్ని పిల్లలకు రచయిత అందజేశారు.

రూపాన్ని చూసి ఎగతాళి చేయకూడదు. స్వార్థం, పొగరుతో ఎవరి మనసును నొప్పించ కూడదు. దాని వలన కలిగే నష్టా లు భరించలేనిది, పూడ్చలేనిది . "భగవంతుడు సృష్టించిన ప్రతి ప్రాణి వెనకాల ఏదో ఒక గొప్ప కార్యము దాగి ఉంటుంది .ఒక ప్రాణి జీవనం మరొక ప్రాణి పై ఆధారపడి ఉంటుంది".అనే చక్కటి సందేశాన్ని "కప్ప మేలు" అనే కథలో యువ రచయిత అందించారు.

మరో కథ "నక్కకు ఆశాభంగం". మన పనులను మనం సక్రమంగా చేసుకుంటూ, మిత్రులకు సహాయ సహకారాలు అందిస్తే పదవులు వాటి అంతటవే మన దగ్గరికి వస్తాయని ,నీతి నిజాయితీతో పదవులు



సంపాదించుకోవాలి." నిజ నిజాలు తెలుసుకోకుండా నిందలు వేయడం మంచిది కాదు "అనే నీతిని జానకిరామ్ గారు సింహం ,నక్క, ఏనుగు ఎలుగుబంటి పాత్రల ద్వారా నేటి కాలం పిల్లలకు ఉపయోగపడే విధంగా ఈ కథను తీర్చిదిద్దారు. "రూపాన్ని భగవంతుడు ఇచ్చిన గొప్పవరంగా భావించాలి." ఎవరి మాటలు పట్టించుకోకుండా మన పని మనం చేసుకుంటూ వెళ్లాలి. అదే తగిన గుర్తింపును తీసుకొ స్తుంది అనే విషయాన్ని కోకిల పాత్ర ద్వారా" రంగురంగుల కాకి" కథలో చాలా ఆసక్తికరంగా కథను రాయడం జరిగింది. ఈ కథ ద్వారా విద్యార్థుల్లో మంచి ప్రవర్తన మెరుగయ్యే అవకాశం ఉంది." రూపం కన్నా గుణం మిన్న" అనే వాస్తవాన్ని ఇందులో తెలియచెప్పే ప్రయత్నం చేశారు రచయిత."అసలైన మిత్రుడు"నిజమైన స్నేహం విలువను తెలియజేసే కథ ఇది. ఇందులో ఆపదలో ఆదుకున్న వాడే నిజమైన మిత్రుడు. అంతా మన మంచికే జరిగింది .చెడ్డవారితో స్నేహం చేటును తెస్తుంది అనే చక్కటి వాస్తవిక విషయాలను తెలియజేస్తూ పెద్దల మాటలు వినాలి అనే సందేశం ఇందులో జానకిరామ్ గారు చక్కగా వివరించారు.

ఆఫ్ లైన్ కథల సంపుటిలో ఉన్న 22 కథలలో కథలో చక్కటి నీతి ఆధునిక బాలలకు ఉపయోగపడే విధంగా రచయిత గారు కథలు రాయడం నిజంగా అభినందనీయం. ఇంకా అందరూ అంతర్జాలంలో ఉడత, నక్క తిక్క కుదిరింది, సారీ నాయనమ్మ ,అమ్మ నేర్పిన పాఠం, జ్ఞానోదయం లాంటి కథలు చాలా బాగున్నాయి. ఈ కథలను చదువుతుంటే వాస్తవానికి చాలా దగ్గరగా ఉంది. ప్రతి ఒక్కరూ చదవాల్సిన కథలు. ఇలాంటి మరెన్నో చక్కటి కథలను వారి కలం నుండి జాలు వారాలని కోరుకుంటూ రచయిత గారికి అభినందనలు శుభాకాంక్షలు

పుస్తక ముఖచిత్రం అందంగా ఆకర్షణీయంగా ఉంది . జంతువులు పుస్తకాలు చదవడం చాలా బాగుంది .ఇందులో మొత్తం పేజీల సంఖ్య 80. పుస్తక%శీ% వెల రూ 200.

**పుస్తక ప్రతులకు: ముక్కామల జానకీ రామ్**
**పుస్తక సమీక్షకులు: యాడవరం చంద్రకాంత్ గౌడ్ 9441762105**

# 'కరీంనగర్ జిల్లా' పెద్దలు రాసిన పిల్లల కథలు



పిల్లలు కథలు అంటే చెవి కోసుకుంటారు . ఎంతో ఆసక్తి చూపెడతారు ఒకప్పుడు పెద్దలు చెప్పే కథలను పిల్లలు వింటూ హాయిగా నిద్రపోయేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. పిల్లలకు కథలు చెప్పే వారి లేకుండా పోయారు. మరి అలాంటి లోటును తీర్చడానికి బాల సాహిత్య కారులు బాలసాహిత్యంలో విరివిగా కథలను అందిస్తూ, పిల్లలు చదివే విధంగా చక్కటి నీతిని అందజేస్తున్నారు. నైతిక విలువలు సక్రమమైన ప్రవర్తన మంచి చెడులను చెప్పే బాధ్యతను తీసుకున్నారనడంలో ఎంత మాత్రం సందేహం లేదు .పిల్లలకు పాఠ్యపుస్త కాలతో సమానంగ జ్ఞానాన్ని అందించేది కచ్చితంగా బాల సాహిత్యమే. ఇవి పిల్లలలో ఆలోచన నైపుణ్యాలను పెంచుతాయి. వారి ఊహలకు ప్రాణం పోస్తాయి .వారిలో సృజనాత్మకతను పెంచుతాయి .పిల్లల్లో సంస్కారాన్ని కుటుంబ మానవ విలువలను పెంపొందించడంలో బాల సాహిత్యం అత్యంత ప్రభావాన్ని చూపుతుంది. ఎదుగుతున్న పిల్లలను ఉన్నతులుగా ధైర్యవంతులుగా ఆలోచన పరులుగా తీర్చిదిద్దడంలో తోడుపడుతుంది.

"కరీంనగర్ జిల్లా పెద్దలు రాసిన కథల "ఎంపిక కోసం 34 కథలు రాగా కథల కార్యశాలలో పాల్గొన్న నిష్ణాతులైన బాలసాహితీ వేత్తలు ఆణిముత్యాలు లాంటి 18 కథలను ఎంపిక చేశారు .మణికొండ వేద కుమార్ చిల్డ్రన్ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మన్‌గా గరిపల్లి అశోక్ కన్వీనర్ గా ,బాల చెల్లిని ఆధ్వర్యంలో ప్రచురించడం అభినందనీయమే

కరీంనగర్ జిల్లా పెద్దలు రాసిన పిల్లల కథలు అనే పుస్తకంలో" ఒంటెల స్నేహం "అనే కథలో ప్రతి విద్యార్థికి స్నేహం విలువ గురించి తెలియజేస్తుంది. ఈ కథను గుండు రమణయ్య గారు రాశారు. ఈయన పెద్దపల్లి జిల్లాకు చెందిన వారు . ఈ కథలో మంచి విషయాలున్నాయి. ఇవి ప్రతి విద్యార్థి తెలుసుకోవాల్సిందే. ఈ కథలో నీతి ఏమిటంటే పరస్పరం అర్థం చేసుకున్నప్పుడే స్నేహం పది కాలాలపాటు సజీవంగా ఉంటుంది .ఈ కథలో పాత్రలు ఒంటెలు .రచయిత స్నేహం గురించి చాలా గొప్పగా చెప్పారు.

"మార్పు" అనే కథలు ఒక తల్లి రాధా కొడుకు కిరణ్ చెట్లు మనకు ఏ విధంగా ఉపయోగపడతాయి. మార్పు మనలో ఏ విధంగా రావాలి హనీ కథ మనకు చాలా బాగా తెలియజేస్తుంది. ఈ కథను సిరిపురం వాణిశ్రీ రేకుర్తి గ్రామానికి చెందినవారు రాశారు. ఈ కథలో మార్పు ఎలా రావాలి అనే దాని గురించి చాలా బాగా చెప్పారు ఈ కథ నాకు చాలా నచ్చింది.

"మర్రిచెట్టు "అనే కథలో పాత్రలు రాజు, మర్రిచెట్టు. కోతులు ,రాజ్యాలు సైనికులు ఆ గ్రామం పేరు అవంతిపురం ఆ రాజ్యానికి రాజు రాజా రవి వర్మ ఆయన చాలా తెలివైన వారు. ఈ కథను రాసిన వారు పుల్లూరు జగదీశ్వర్ రావు గారు చాలా చక్కగా ఈ కథను సులభంగా అర్థమయ్యే విధంగా రాశారు. ఈ కథలో యుద్ధం జరిగితే మన రాజ్యాలు వేరే రాజ్యాల వారు వశ పరుచుకుంటే ఏ విధంగా మనం మన రాజ్యా లను తిరిగి తెచ్చుకోవాలో అనే గొప్ప సందేశాన్ని ఇచ్చారు.

"అబద్ధం" అనే కథలో పాత్రలు తల్లి తండ్రి పాప. ఈ కథలో కడుపునొప్పి అని అబద్ధం చెప్పి స్కూల్ కి డుమ్మా కొడితే మనకు ఏదైనా సంఘటన ఎదురై ఎంతలా బాధపడతామో మనం బాధపడిన మన తల్లిదండ్రులు మనల్ని శిక్షించకుండా మన తప్పును క్షమించి మనల్ని ఏమీ అనరు. అబ ద్ధం ఇంకొక్కసారి ఆడకూడదు అని చెప్పుతారు. మనం కూడా తల్లిదండ్రు లకు ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్తూ చాలా బాగా చదువుకొని మన తల్లిదండ్రులకు మంచి పేరు తేవడం. ఇంకెప్పుడూ అబద్ధాలు ఆడకూడదు అని చెప్పడమే ఈ కథ యొక్క ఉద్దేశం విద్యార్థులు తప్పక చదవాల్సిన కథ.

ఇంకా ఈ కరీంనగర్ జిల్లా పెద్దల రాసిన పిల్లల కథల పుస్తకంలో సోమరి, గాడిద, ఆలయం, పరుల కోసం, అనుభవ సారం, బుజ్జి పిట్ట మొదలైన కథల్లో చక్కటి నీతిని రచయితలు పిల్లలకి అర్థమయ్యే విధంగా చెప్పడం జరిగింది ఇందులో ప్రతి కథకు చక్కటి చిత్రాన్ని రచయితలు అందించారు ఆ చిత్రాన్ని చూడగానే కథ మొత్తం అర్థమయ్యే రీతిలో తీర్చిదిద్దారు. ఇందులోని మొత్తం కథల సంఖ్య 18. వేటికవే ప్రత్యేకం.

పిల్లల కోసం తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాల బాల సాహిత్య రచయితల రాసిన పెద్దలు రాసిన పిల్లల కథలు 10 సంకలనాలతో శ్రీ మణికొండ వేద కుమార్ ,చిల్డ్రన్ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మన్ గా బాల చెలిమి ఆధ్వర్యంలో ప్రచురించడం అభినందనీయం. ఇలాంటి పుస్తకాలు మరెన్నో చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో మరెన్నో రావాలని కోరుకుంటూ సంపాదకుల గారికి అభినందనలు శుభాకాంక్షలు

పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 60 పుస్తకం ముఖచిత్రం అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు పుస్తకం వెల 35 రూపాయలు

**పుస్తక ప్రతులకు.. బాల చెలిమి , భూపతి సదన్ , హిమాయత్ నగర్, హైదరాబాద్**
**పుస్తక సమీక్షకులు .. బురిగల శ్రీజ 9441762105**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## గ్లూటెన్ రహిత ఆల్మండ్ కేక్ రెసిపీ

చక్కెర మీ ఆరోగ్యానికి సమస్యలను కలిగిస్తుంది, ఇది మొత్తం శ్రేయస్సుపై హానికరమైన ప్రభావాలకూ దారితీస్తుంది. అందువల్ల, చక్కెర తీసుకోవడం నియంత్రించడం చాలా ముఖ్యం. దీన్ని దృష్టిలో ఉంచుకుని, గ్లూటెన్ రహిత బాదం కేక్ని ప్రయత్నించడం సిఫార్సు చేయబడినది, ఇది మీ ఆరోగ్యంపై తక్కువ ప్రభావంతో మీ తీపి కోరికలను తీర్చుకోవడానికి ఒక మార్గాన్ని అందిస్తుంది.
బాదంపప్పు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయనే సంగతి అందరికీ తెలిసిందే. విటమిన్ ఇ, మెగ్నీషియం, ప్రొటీన్, రిబోఫ్లావిన్ మరియు జింక్తో సహా 15 ముఖ్యమైన పోషకాల పవర్హౌస్ బాదం. అవి సమృద్ధిగా ఉండే ప్రోటీన్ కంటెంట్తో కండరాల పెరుగుదల మరియు నిర్వహణకు తోడ్పడతాయి.
విటమిన్ 2, విటమిన్ , మెగ్నీషియం మరియు ఫాస్ఫరస్ వంటి ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి, ఆహారం నుండి శక్తిని విడుదల చేయడంలో తగిన పాత్ర పోషిస్తాయి.
అదనంగా, మీ ఆహారంలో కొన్ని బాదంపప్పులను చేర్చుకోవడం వల్ల భోజనం మధ్య సంపూర్ణత్వ భావనను ప్రోత్సహించడం ద్వారా బరువును నిర్వహించడంలో సహాయపడుతుంది.



# అరుదైన వ్యాధులపై అవగాహనకు ఆర్డీఐ ఫ్లాగ్ షిప్ రన్ రేస్ ఫర్ 7

ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసీజెస్ ఇండియా (ఓఆర్డీఐ) తన వార్షిక ఫ్లాగ్ షిప్ ఈవెంట్ 'రేస్ ఫర్ 7'ను ఫిబ్రవరి 25న భారతదేశంలోని 14 నగరాల్లో నిర్వహించనుంది. అరుదైన వ్యాధులపై అవగాహన పెంచడం, రోగులకు, వారి కుటుంబాలకు జాతీయ, అంతర్జాతీయ వనరులను అందుబాటులోకి తేవడం, ఈ ప్రక్రియలో వారికి సాధికారత కల్పించడం ప్రధాన లక్ష్యంగా 7 కిలోమీటర్ల మారథాన్ నిర్వహించింది.
ప్రపంచ అరుదైన వ్యాధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే వార్షిక అవగాహన పరుగే.. రేస్ ఫర్ 7. బెంగళూరులో 2016లో ప్రారంభమైన ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా విస్తరించింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 25 న వన్ నేషన్, వన్ డే- టుగెదర్ ఫర్ రేర్ ఈసారి పరుగు థీమ్ గా బెం గళూరు, ముంబై, హైదరాబాద్, కొచ్చి, మైసూర్, అహ్మదాబాద్, త్రివేండ్రం, న్యూఢిల్లీ, కోల్కతా, చెన్నై, పూణే, కోయంబత్తూర్ నగరాలలో 20,000 మందికి పైగా ఈ పరుగులో పాల్గొనే అవకాశం ఉంది. బెంగళూరు రన్ అశోక్ నగర్ లోని సెయింట్ జోసెఫ్స్ ఇండియన్ హైస్కూల్ మైదానం నుంచి ప్రారంభమవుతుంది. ఈ పరుగును ప్రముఖ కన్నడ సినీ నటుడు రమేష్ అరవింద్ జెండా ఊపి ప్రారంభిస్తారు. 7 కిలోమీటర్ల పరుగు ఉదయం 7 గంటలకు ముగుస్తుంది. ఆసక్తి గలవారు రేస్ ఫర్ 7 వెబ్ సైట్ ను సందర్శించడం ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చు. అరుదైన వ్యాధులకు మద్దతు ఇవ్వడం, రేస్ ఫర్ 7లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. వన్ నేషన్ వన్ డే - టుగెదర్ ఫర్ రేర్, ఫిబ్రవరి 25, ఆదివారం ఉదయం 7:00 గంటలకు భారతదేశం అంతటా ప్రారంభమయ్యే ఈ మల్టీ-సిటీ మారథాన్ లో నాతో చేరండి. మేము వేసే ప్రతి అడుగు అవగాహన పెంచడానికి, అరుదైన వ్యాధులతో బాధపడుతున్న రోగులకు పరిష్కారాలను కనుగొనడానికి మమ్మల్ని దగ్గర




చేస్తుంది అని కన్నడ సినీ, టీవీ నటుడు, దర్శకుడు, స్క్రీన్ రైటర్, టెలివిజన్ ప్రజెంటర్ రమేష్ అరవింద్ అన్నారు.

# 200,000 ఎంఎస్ఎంఈ ఎగుమతిదారులే లక్ష్యంగా ఇండియా ఎక్స్పోర్ట్స్



హైదరాబాద్ : ఇండియా ఎస్ఈఎం ఫోరమ్ యొక్క అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియా ఎక్స్పోర్ట్స్ 200,000 మొదటిసారి ఎంఎస్ఎంఈ ఎగుమతిదారులను ప్రారంభించే లక్ష్యంతో భారతదేశవు మొట్టమొదటి సామూహిక ఎగుమతి అభివృద్ధి కార్యక్రమం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, ఇండియా ఎస్ఎంఈ ఫోరమ్ ప్రాంతీయ ఎంఎస్ఎంఈ ఎగుమతుల సమ్మిట్ల శ్రేణిని రూపొందించింది. హైదరాబాద్ ఎడిషన్ 17 ఫిబ్రవరి 2024న హైదరాబాద్లోని మారియట్ హోటల్ కన్వెన్షన్ సెంటర్లో జరిగింది. తొలిసారిగా 200,000 మంది ఎంఎస్ఎంఈ ఎగుమతిదారులకు శిక్షణ మరియు వాటిని కనుగొనడంలో సదుపాయం కల్పించడం ద్వారా వారికి దిశానిర్దేశం చేసే లక్ష్యంతో 2023 నవంబర్లో కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రి నారాయణ్ టాటు రాణే మరియు సంతోష్ సారంగి, ఐఏఎస్ విదేశీ వాణిజ్య డైరెక్టర్ జనరల్ ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారి ఉత్పత్తుల కోసం ఎగుమతుల సంభా వ్యత, కొత్త ఎగుమతుల మార్కెట్లను అన్వేషించడం, ఫైటోసానిటరీ చర్యలు, అంతర్జాతీయ ధృవపత్రాలు, నాణ్యతా ప్రమాణాలు మొదలైనవి ఎంఎస్ఎంఈ దృష్టి సారించేలా కార్యక్రమాలె ఎంటాయి, ఎంఎస్ఎంఈ ఎగుమతులకు సంబంధించిన పై సవాళ్లపై తమ పరిజ్ఞానం మరియు అంతర్దృష్టులను పంచుకునే పరిశ్రమ నిపుణులు మరియు ప్రభుత్వ అధికారులతో సహా కొంతమంది ప్రముఖ వక్తలను సమ్మిట్ చూసింది. సమ్మిట్ పాల్గొనేవారి మధ్య నెట్వర్కింగ్ మరియు సహకారానికి, భాగస్వామ్యాలను మరియు వ్యాపార అవకాశాలను పెంపొందించడానికి ఒక వేదికను అందిస్తుంది. ఫిబ్రవరి 17న జరిగిన హైదరాబాద్ ప్రాంతీయ ఎంఎస్ఎంఈ ఎగుమతుల సమ్మిట్కు 200+ పైగా ఎంఎస్ఎంఈ లు ఔత్సాహిక ఎగుమతిదారులు హాజరయ్యారు.

# 1000 పాఠశాలలను జోడించడమే కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ లక్ష్యం

దేశంలో అభివృద్ధి చెందుతున్న నగరాలకు అంతర్జాతీయ విద్యను అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో, భారతదేశం మరియు విదేశాలలో ప్రపంచ అవకాశాల కోసం పెరుగుతున్న డిమాండ్ను తీర్చడం కోసం, కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ భారతదేశంలో 1000 పాఠశాలలతో తన పాదముద్రను పెంచుకోవాలని మరియు 500,000 మంది అభ్యాసకులను చేరుకోవాలని యోచిస్తోంది. తదుపరి మూడు సంవత్సరాలు. భారతదేశంలోని కేంబ్రిడ్జ్ ప్రపంచ ఆదాయాలలో సుమారుగా 10%కి దోహదపడుతుంది, ఇది ఈ విస్తరణతో విపరీతంగా పెరుగుతుందని భావిస్తున్నారు. కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ ప్రెస్ అసెస్మెంట్లో ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ రాడ్ స్మిత్ ఇటీవలే దేశాన్ని సందర్శించి అదే విషయాన్ని ప్రకటించారు. భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయుల కీలక పాత్రను గుర్తిస్తూ, కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ రాబోయే మూడేళ్లలో 50,000 మంది ఉపాధ్యాయులకు మెరుగైన విద్యా వనరులు మరియు శిక్షణతో సాధికారత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలో అంతర్జాతీయ పాఠ్యాంశాలకు పెరుగుతున్న అంగీకారంతో, కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల ఆకాంక్షలను సమర్థవంతంగా పెంపొందించే పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి సిద్ధమవుతోంది.
విస్తరణపై దక్షిణాసియాలోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అసెస్మెంట్స్ మేనేజింగ్ డైరెక్టర్అ రుణ్ రాజమణి మాట్లాడుతూ, భారతదేశంలో విద్యా రంగం అంతర్జాతీయాకరణ వైపు మళ్లుతోంది. ప్రస్తుతం, తల్లితండ్రుల ఆకాంక్షలు అంతర్జాతీయ మార్కెట్ను దాటి భారత్ను కూడా చేర్చాలని కోరుతున్నాయి. అందువల్ల, ఉన్నత విద్యను అభ్యసించడానికి మరియు అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో చేరడానికి విద్యార్థులు ఎక్కువగా వివిధ రాష్ట్రాలు లేదా ప్రధాన నగరాలకు తరలివెళుతున్నారు. ఈ సవాలును పరిష్కరించడానికి, ఎక్కువ మంది అభ్యాసకులకు నాణ్యమైన అంతర్జాతీయ విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి మేము దేశంలోకి లోతుగా చొచ్చుకుపోవాలనుకుంటున్నాము. కేంబ్రిడ్జ్ స్థానిక విద్యా వ్యవస్థ యొక్క మారుతున్న అవసరాలకు అనుగుణంగా, అభ్యాసకుల అవసరాలను తీర్చడానికి అన్ని స్థాయిలలో సౌకర్యవంతమైన పాఠ్యాంశాలను అందిస్తుంది. అదనంగా, మేము మరింత విస్తరణ కోసం స్థానిక భాగస్వామి పాఠశాలలకు మా ఆఫర్లను విస్తరించవచ్చు. అధ్యాపకులకు వారి పాత్రలలో శ్రేష్ఠతకు అవసరమైన సాధనాలు మరియు మద్దతును అందించడానికి కూడా మేము అంకితభావంతో ఉన్నాము, ఉపాధ్యాయ సంఘంపై లోతైన మరియు శాశ్వతమైన ప్రభావాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

# జగన్ రెడ్డీ ... తగ్గేదేలే..!




● హలో ఏపీ.. బైబై వైసీపీ.. ● సీఎం జగన్ అర్జునుడు కాదు.. భస్మాసురుడు ● వైసీపీ నేతల కోసమే తాను ఒక రెడ్ బుక్కును తయారు చేశా ● విశాఖ సౌత్లో శంఖారావం సభ లో రెడ్ బుక్తో సీఎం జగన్కు నారా లోకేష్ సవాల్ ● ఆ మంత్రి ఆమ్లెట్లు వేసుకునే పనిలో ఉన్నాడు ● సైకోను తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైంది ● తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

విశాఖపట్నం, సూర్య ప్రత్యేక ప్రతినిధి : సీఎం జగన్ అర్జునుడు కాదని, ఆయన ఒక భస్మాసురుడని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. ఆదివారం విశాఖ సౌత్లో శంఖారావం సభ నిర్వహించారు. ఈ సభలో నారా లోకేష్ ప్రసంగించారు. టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు హయాంలో విశాఖను జాబ్ క్యాపిటల్గా చేస్తే జగన్ గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చారని విరుచుకుపడ్డారు. యూత్ గర్జనకు తాడేపల్లి పిల్లికి తడిసిపోతుందని సెటైర్లు వేశారు. భూ దందాకు వ్యతిరేకంగా మాట్లాడినందుకు ఎమ్మార్వో ను కూడా ఈ వైసీపీ నేతలు చంపేశారని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక సింహాచలం దర్శనానికి ఎందుకు రావడం లేదని ఓ మహిళ తనను అడిగిందని గుర్తుచేశారు. జగన్కు ఆదాయం ఎక్కడ ఎక్కువ వస్తుందో అక్కడికీ వెళ్తాడని సమాధానం ఇచ్చారు. టీవీ లు పెట్టాడు. అవి మన డబ్బులే అని చెప్పారు. జగన్కు హైదరాబాద్లో ఒక ఇల్లు, విశాఖలో, తాడేపల్లిలో ప్యాలెస్లు ఉన్నాయని, కేవలం రెండు నెలల్లో వాటన్నిటినీ లాక్కుంటామని వార్నింగ్ ఇచ్చారు. విశాఖ రాజధాని అని ఎప్పుడు చెప్పాడో అప్పటి నుంచి ఇక్కడ అనేక విధ్వంసాలు జరుగుతున్నాయని అన్నారు. మద్యపానం నిషేధం చేశాకే ఎన్నికల్లో ఓట్లు అడగటానికి వెళ్తానని జగన్ అన్నాడు. మరీ ఇప్పుడు ఎందుకు ఎన్నికలకు సిద్ధం అయ్యాడని ప్రశ్నించారు.

**ఆ మంత్రి ఆమ్లెట్లు వేసుకునే పనిలో ఉన్నాడు** : లక్ష కోట్లు ఆస్తి, లక్ష రూపాయల చెప్పులు, వెయ్యి రూపాయల నీళ్లు తాగిన జగన్ పెత్తందారుడని మండిపడ్డారు. ఆయన ఒక జలగ మాదిరిగా తయారయ్యారని విమర్శించారు. గన్నవరం పోర్ట్, కృష్ణపట్నం పోర్టును లాగేశాడని.. ఇదే పరిస్థితి గంగవరం పోర్టు కూడా రాబోతుందని హెచ్చరించారు. జగన్ రోజు ఇసుక తింటాడు..ఇసుక పైన రోజుకు 3 కోట్లు రూపాయలు సంపాదిస్తున్నారని మండిపడ్డారు. గూగుల్లో 6093 అని కొడితే ఖైదీ జగన్ ఫొటో వస్తుందని ఆక్షేపించారు. జగన్ ఒక అద్భుతమైన కటింగ్ ఫైటింగ్ మాస్టర్ అని ఎద్దేవా చేశారు. కరెంట్ చార్జీలు పెంచి బాదుడే బాదుడు...చెత్త పన్ను పెంచి బాదుడే బాదుడు అని విమర్శించారు. రానున్న రోజుల్లో గాలి పైన కూడా పన్ను వేస్తాడని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్ అని ఆరోపించారు. అవసరం అయితే విశాఖ ఉక్కును టీడీపీ అధికారంలోకి రాగానే తామే నడిపిస్తామని స్పష్టం చేశారు. కోడి గుడ్డు మంత్రి అమర్నాథ్ ఆమ్లెట్లు వేసుకునే పనిలో ఉన్నాడని సెటైర్లు వేశారు. ఈ కోడి గుడ్డు మంత్రిని చూసి ఉన్న కంపెనీలు కూడా వెళ్లిపోతున్నాయని ఎద్దేవా చేశారు. టి. డి.ఆర్ లు పేరిట లక్షల కోట్లు కుంభకోణం జరుగుతుందన్నారు. ఇప్పుడు జగన్ అన్యాయంగా కడుతున్న భవనాలను తాము అధికారంలోకి రాగానే వాటిని ప్రజల కోసం వాడుతామని చెప్పారు. ఏయూలో ప్రసాద్ రెడ్డి అనే ఒక వెదవని పెట్టారని అన్నారు. గతంలో జగన్ వద్దు అన్న ఒక వ్యక్తికి తాము టికెట్ ఇచ్చామని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే పక్క ఇళ్లను కట్టిస్తామని తెలిపారు. స్వర్ణ కారులకు ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వైసీపీ నేతల కోసమే తాను ఒక రెడ్ బుక్కును తయారుచేశానని తేల్చిచెప్పారు. ఈ ఎర్ర బుక్కు పై వైసీపీ ప్రభుత్వం నాన్ బెయిలుబుల్ వారెంట్ కేసు పెడ తావ ని అంటున్నారని, వారికి దమ్ము ఉంటే రావాలని, తాను ఈరోజు విశాఖలోనే ఉన్నానని సవాల్ విసిరారు.తనపైన కూడా సైకో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కేసు, అలాగే 22 కేసులు పెట్టిందని ధ్వజమెత్తారు.అయినా సరే తాను తగ్గేదేలేదని సవాల్ విసిరారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు తనకు పవన్ అన్న అండగా నిలబడ్డారని తెలిపారు. అప్పుడు ఆయన్ని కూడా అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారని చెప్పారు. ఈ పేటియం బ్యాచ్కు ఏం పని లేదని విరుచుకుపడ్డారు. 5 రూపాయలు ఇస్తే పనికిమాలిన పోస్టులు పెడుతున్నారని నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సైకోను తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైంది** : వైసీపీ కార్యర్తలకు బూమ్ బూమ్, ఆంధ్రాగోల్డ్ కావాలి...కానీ మనకు చంద్రబాబు రా..కదలిరా అని పిలువు ఇస్తే చాలు. పరుగెత్తుకెళ్లే ఉత్సాహం ఉంది. ఈ ప్రభుత్వం వచ్చాక టిడిపి కార్యకర్తలపై అనేక కేసులు పెట్టి వేధించింది. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారుల పేర్లు, చట్టాన్ని చుట్టంగా చేసుకుని ఇబ్బంది పెట్టిన వైసీపీ నేతల పేర్లు ఎర్రబుక్ లో ఉన్నాయి ప్రజల కోసం పని చేసినందుకు ఆయన్ను 53 రోజులు జైల్లో పెట్టారు. టీడీపీ-జనసేన కలిసి సైకోను తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైంది. మనకు తక్కువ సమయం ఉంది సూపర్-6 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వచ్చేది టీడీపీ-జనసేన ప్రభుత్వమే. హలో ఏపీ..బైబై వైసీపీ...ఈ నినాదంతో టిడిపి-జనసేన కార్యకర్తలు ముందుకు కదలాలని పిలుపునిచ్చారు.


### అన్నారం బ్యారేజీ వద్ద లీకేజీ

# నీటిని దిగువకు విడుదల

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అన్నారం బ్యారేజీ వద్ద అధికారులు మరోసారి లీకేజీని గుర్తించారు. దీంతో ఇక్కడ నీటిని దిగువకు విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా అన్నారం (సరస్వతి) బ్యారేజీని నిర్మించారు. ఈ బ్యారేజీలో గతంలో రెండు పియర్ల వద్ద లీకేజీ కనిపించింది. నీరు బుంగలు బుంగలుగా బయటకు వచ్చింది. అప్పుడు నిర్మాణ సంస్థ ప్రతినిధులు, ఇంజినీరింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పుడు మరోసారి అదే సమస్య తలెత్తింది. దీంతో బ్యారేజీ వద్ద నీటిని వెలుపలకు విడుదల చేస్తున్నారు. ఇందులోని రెండు టీఎంసీల నీటిని పది గేట్లు ఎత్తి బయటకు వదులుతున్నారు. 13వ గేటు నుంచి 22వ గేటు వరకు ఎత్తారు. తాజా లీకేజీకి మరోసారి మరమ్మతులు చేసేందుకు నీటిని దిగువకు వదులుతున్నారు.ఈ లీకేజీకి సంబంధించి కాంగ్రెస్ ఫర్ తెలంగాణ ట్వీట్ చేసింది.

# తెదేపా-జనసేన గెలుపు ఖాయం

### రాజకీయాల్లో చంద్రబాబు నాకు గురువు : సినీనటుడు సుమన్



తిరుపతి, బ్యూరో ప్రతినిధి: రాజకీయాల్లో చంద్రబాబు తనకు గురువని సినీనటుడు సుమన్ అన్నారు. ఆదివారం తిరుపతి తాతయ్యగుంటలోని గంగమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీట్ల సర్దుబాటు సక్రమంగా జరిగితే తెదేపా-జనసేన గెలుపు ఖాయమన్నారు. పరిపాలన బాగా తెలిసిన వ్యక్తి చంద్రబాబు. ఓటర్లు ప్రలోభాలకు గురికావొద్దు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి. ఇప్పుడే ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆలోచనలేదు. తమిళనటుడు విజయ్ పార్టీ పెట్టడాన్ని స్వాగతిస్తున్నా. రాజకీయంగా ఆలోచనతో కూడిన అడుగులు వేస్తున్నారు. అయోధ్య రామప్రతిష్ఠ చరిత్రాత్మకం. శ్రీరాముని దర్శన భాగ్యం కలగడం పూర్వజన్మసుకృతం అని సుమన్ అన్నారు.


## వేగన్ స్టోర్ను ప్రారంభించిన అమేజాన్ ఫ్రెష్

బెంగళూరు : మనస్సు, శరీరం మరియు గ్రహం సంక్షేమం దిశంగా తమ సుస్థిరమైన విధానం కోసం మొక్కలు-ఆధారిత ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు గణనీయమైన ప్రాధాన్యతను సంపాదించాయి. మొక్కలు నుండి వచ్చే ఆహారం అనుసరిస్తూ, శాకాహారులు పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, చిక్కుళ్లు, గింజలు మరియు విత్తనాల నుండి పొందిన పోషకాహారానికి ప్రాధాన్యతనిస్తారు. గుండె ఆరోగ్యం నుండి పెరిగిన ఉత్సాహం స్థాయిలు, శక్తివంతమైన ఇమ్యూనిటీ వరకు వేగన్ ఆహారానికి అసంఖ్యామైన ప్రయోజనాలు ఉన్నాయి. భారతదేశంలో శాకాహారానికి పెరుగుతున్న చైతన్యాన్ని పరిగణనలోకి తీసుకుని, అమేజాన్ ఫ్రెష్ నోరూరించే వంటకాలు తయారు చేయడానికి తాజా మొక్కలు ఆధారిత పదార్థాల విస్తృత శ్రేణి రకాలు మరియు ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్ సో గుడ్, సోఫిట్, ఎపిగామియా, రాపస్రి నుండి రెడీ-టు-యూజ్ వస్తువులు కస్టమర్స్ ఎంచుకోవడానికి వేగన్ స్టోర్ ను రూపొందించింది. బ్రేక్ ఫాస్ట్ కోసం స్మూతీ బౌల్ కావచ్చు, లేదా లంచ్ కోసం రోస్ట్ చేసిన కూరగాయలతో క్వినోవ సలాడ్ కావచ్చు లేదా డిన్నర్ కోసం వెజ్జీస్ ప్యాక్ డ్ పాస్తా కావచ్చు, మీరు సౌకర్యవంతమైన డెలివరీ సమయాలతో ముందస్తుగా మీ భోజనాలు గురించి ప్రణాళిక చేయవచ్చు. మొక్కలు-ఆధారిత ఆహారం అందుబాటులో మరియు సమీకృతంగా ఉండటానికి, తోఫు, ఆల్మండ్ మిల్క్, తాజా పండ్లు, కూరగాయలు మరియు ఇతర విలక్షణమైన ఉత్పత్తులతో ప్రతి ఒక్కరికి అనుకూలంగా వేగన్ స్టోర్ అందిస్తోంది. అమేజాన్ ఫ్రెష్ ఉచిత షిప్పింగ్ అందిస్తోంది, రూ. 249కి మించిన అన్ని ఆర్డర్స్ పై ఉచిత డెలివరీ అందిస్తోంది.

### వైసీపీని గద్దె దించడానికి

# మరో రెండు నెలలు కష్టపడదాం

**అనకాపల్లిలో ఆత్మీయ సమావేశంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు**



అనకాపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక- ఏ రాష్ట్రంలో కూడా వైసీపీ లాంటి చెత్త ప్రభుత్వాన్ని చూడలేదని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు అన్నారు. ప్రజా ధనంతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు తాతలు, తండ్రులు, తన పేర్లు పెట్టుకోవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. వచ్చేది జనసేన- టీడీపీ ప్రభుత్వమేనని, ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసం జీవితాలను త్యాగం చేసిన మహనీయుల పేర్లను సంక్షేమ పథకాలకు పెడతామని హామీ ఇచ్చారు. అవినీతితో కుళ్లిపోయిన వైసీపీ సర్కార్ ను గద్దె దించి రాష్ట్రాన్ని బాగు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మరో రెండు నెలలు అందరం కలిసికట్టుగా పనిచేస్తే వైసీపీ దుష్టపాలన నుంచి విముక్తి పొందవచ్చని అన్నారు. ఉత్తరాంధ్ర వెనకబాటుతనానికి రాజకీయ నాయకులే కారణమని, ఇక్కడి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని వేలకోట్లు దోచుకున్నారని అన్నారు. ఆదివారం విశాఖ ఉమ్మడి జిల్లా మెగా అభిమానుల ఆత్మీయ సమావేశం అనకాపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఒకవైపు జీవనదులు ప్రవహిస్తోన్నా రైతులకు సాగు నీరు అందడం లేదు. చక్కెర పరిశ్రమలు మూతపడి రైతులు, కార్మికులు రోడ్డున పడ్డారు. చాలా గ్రామాల్లో తాగు నీరు అందడం లేదు. కాలుష్యం ప్రాణాలు కబలిస్తోంది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక వలసలు వెళ్లిపోతున్నారు. ఇక్కడి రాజకీయ నాయకులకు భూములు కబ్జా చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో లేదు. మన ప్రాంతాన్ని మనమే బాగు చేసుకోవాలి. మన ప్రజల బాగోగులు మనమే చూసుకోవాలి. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించి ముందుకు రావాలన్నారు.

**ఎంత ఆక్రమించుకున్నా చివరకు కావాల్సింది ఆరు అడుగులే** : వైసీపీలో చాలా మంది నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే, ఐ.టి.శాఖ మంత్రి కూడా వందల కోట్లు విలువ చేసే విసన్నపేట భూములను కబ్జా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ భూమి నాది అని విర్రవిగే ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాల్సింది ఏమిటంటే భూమికి మనం చెందుతాము కానీ, మనకి ఎప్పుడు భూమి చెందదు. మనం పోయిన తరువాత ఇదే భూమి ఇంకొకడి సొంతం అవుతుంది. వందల ఎకరాలు ఆక్రమించుకున్నా మనం చనిపోయాక మనకు కావాల్సింది మాత్రం 6 అడుగుల భూమే. పేద ప్రజల కడుపులు కొట్టి కొల్లగొట్టిన వేల కోట్లతో ప్రశాంతంగా జీవించలేరు. జనసేన- టీడీపీ ప్రభుత్వం వచ్చాకా భూములు దోచుకున్న రాబందులను న్యాయస్థానాల్లో నిలబెట్టి శిక్ష పడేలా చేస్తామన్నారు.

**భవిష్యత్తు ఉన్న పార్టీ జనసేన** : రాష్ట్రంలో భవిష్యత్తు ఉన్న ఏకైక పార్టీ జనసేన పార్టీ. రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పగల సత్తా జనసేన పార్టీకే ఉంది. 25 ఏళ్ల రాజకీయాలను ఊహించుకుంటే కనిపించే ఒకే ఒక్క నాయకుడు పవన్ కళ్యాణ్ . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడాలి అంటే పవన్ కళ్యాణ్ లాంటి నిజాయతీపరుడైన నాయకుడికి మనం అండగా నిలబడాలి. ఆయనకు పదవులు, డబ్బుపై ఆశ లేదు.. ప్రజల జీవన ప్రమాణాలు మార్చాలన్న ఆకాంక్ష తప్ప. కష్టపడి సంపాదించిన సొమ్మును సైతం ప్రజల కోసం ఖర్చు చేస్తున్న ఏకైక నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో పరాజయం తరువాత కూడా పట్టువదలకుండా ప్రజల సమస్యలపై యుద్ధం చేస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులు, మత్స్యకారులు, రాజధాని రైతుల సమస్యలపై పోరాడారు.

Repco Home Finance

REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
రాజమండ్రి బ్రాంచ్: నెం. 7-24-3, సరోజినీ దేవి కాంప్లెక్స్, అడ్డవికొండవారి వీధి, టి.నగర్, రాజమండ్రి - 533 101

**ఇ-వేలం విక్రయ ప్రకటన**

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్కు తనఖా పెట్టిన స్థిరాస్తుల విక్రయం.
సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద

**రుణగ్రహీత: శ్రీమతి బి.శ్యామల,** W/o. శ్రీ B. వెంకట కృష్ణ మోహన్ మరియు **సహ-రుణగ్రహీత: శ్రీ. B. వెంకట కృష్ణ మోహన్,** S/o. శ్రీ .సూర్య ప్రకాశ రావు, ఇక్కడ షెడ్యూల్లో మరింత పూర్తిగా వివరించిన స్థిరాస్తి తనఖాపై **రెప్కో హోం ఫైనాన్స్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచ్** నుండి డబ్బు తీసుకున్నారు. రుణగ్రహీతలు లోన్ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, కంపెనీ **02.06.2015**న సర్ఫేసీ చట్టం, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం లోన్ ఖాతా నంబర్ **1401870000193 & 1401820000316**ల ద్వారా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని **01.06.2015** నుండి తదుపరి వడ్డీతో కలిపి పేర్కొన్న నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు ఖర్చులు మరియు ఖర్చులతో వరుసగా **రూ.8,52,888/- & రూ.2,95,735/-** తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతూ **డిమాండ్ నోటీసును** జారీ చేసింది.

**రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు & హామీదారు** పేర్కొన్న డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా కంపెనీకి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, **08.10.2015**న చట్టంలోని సెక్షన్ 13(4) కింద పొసెషన్ నోటీసును జారీ చేయడం ద్వారా కంపెనీ మరింత పూర్తిగా ఇక్కడ షెడ్యూల్లో వివరించిన సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకుంది.

రుణగ్రహీతలు బకాయిలను పూర్తిగా చెల్లించడంలో విఫలమయ్యారు, సురక్షితమైన రుణదాత, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ సెక్షన్ కింద "కండిషన్ ఎక్కడ ఉంది" మరియు "కండిషన్ అంటే" కింద పేర్కొన్న సురక్షిత ఆస్తిని విక్రయించాలని నిర్ణయించింది చట్టంలోని 13 (4) భద్రతా ఆసక్తి యొక్క 8 & 9 నిబంధనలతో చదువబడిన (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 కంపెనీకి అప్పుల బకాయిలను గ్రహించడం కోసం **12.02.2024** నాటికి **రుణగ్రహీత రుణం ఖాతా నెం. 1401870000193 & 1401820000316కు సంబంధించిన బకాయిలు వరుసగా రూ.30,33,809/- & రూ.13,54,816/-.**

**ఇ-వేలం తేది/సమయం: 28-03-2024, సమయం: 11.00 a.m 12.00 p.m**
5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో

**ఇ-టెండర్లు సమర్పించుటకు ఆఖరి తేది మరియు సమయం: 27-03-2024 సా॥ 4.00 గం॥లు**

**ఆస్తి వివరణ:** తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ పరిమితులలోని ఆస్తి, రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్ పరిమితులు, రాజమండ్రి రెవెన్యూ వార్డ్ నం.29A, రాజమండ్రి గ్రామం తాలూకా, ఆగ్నేయ మూలలో R.S.నెం.379/1లో ఉన్న భూమి. 2.50 సెంట్ల భూమి ప్లాట్ల లేఅవుట్గా ఏర్పడింది. ప్లాన్ ప్రకారం, ప్లాట్ నెం.9లో ఉత్తరం వైపున RCC రూఫ్ బిల్డింగ్ మరియు సైట్తో పాటు డోర్ నెం. 85-11-9/3 మరియు సౌత్ ఈస్ట్లో 4 అడుగుల వెడల్పు ఉన్న స్థలం మొదలైనవి నిర్మించబడ్డాయి. ఇల్లు & స్థలం: లేఅవుట్ ప్రకారం ప్లాట్ నెం. 10 యొక్క తూర్పు స్థలం : 39 అడుగులు, పడమర : జెనెపె సూర్యారావు ఆస్తి : 32 అడుగులు ఉత్తరం : R.S.No.లో కటారి రామ్మోహన్ రావు స్థలం. 379/1 :36.5 అడుగులు. దక్షిణం: ఇల్లు బండారు వెంకట కృష్ణ మోహన్కి చెందినది, పై సరిహద్దులలో 142.8 చ.గజాలు = 119.38 చ.మీ. RCC రూఫ్ బిల్డింగ్ మరియు ఎలక్ట్రికల్ సర్వీస్తో కూడిన సైట్, మొదలైనవి. డోర్ నెం. 85-11-9, ఐటమ్ నెం.2 లేన్ కొంత మేరకు:36 అడుగులు. పై సరిహద్దులలో 142.8 చ.గజాలు = 119.38 చ.మీ. RCC రూఫ్ బిల్డింగ్ మరియు ఎలక్ట్రికల్ సర్వీస్ మొదలైన వాటితో కూడిన సైట్.

**ఐటం నెం.2:** లేన్ సరిహద్దుల ప్రదేశం: తూర్పు: లేఅవుట్ ప్రకారం ప్లాట్ నెం. 10 యొక్క సైట్: 15 అడుగులు. పశ్చిమం: బందరు వెంకట కృష్ణమోహన్ ఆస్తి, డోర్ నెం. 85-11-9:15 అడుగులు ఉత్తరం: ఐటమ్ నెం. 1:4 అడుగులు. దక్షిణం: రహదారి: 4 అడుగులు. పై సరిహద్దుల లోపల 6.2/3 చ.గజాలు = 5.578 చ.మీ. సైట్లో, మొత్తం 2 ఐటెమ్లు 149.5 చ.గజాలు = 125.16 చదరపు మీటర్ల సైట్ మరియు ఐటెమ్ నెం.1, ఎలక్ట్రికల్ సర్వీస్తో కూడిన RCC రూఫ్ దాబా భవనం, నిర్మాణాలు మొదలైనవి, అన్ని సాధారణ మరియు సులభమైన హక్కులతో వస్తాయి.

**రిజర్వ్ ధర : రూ. రూ. 30,00,000/- EMD (రిజర్వ్ ధరలో 10%) రూ. 3,00,000/- కనీస బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం రూ. 25,000/-**

ఇ-వేలం ప్రక్రియ కోసం, దయచేసి M/s కేన్‌బ్యాంక్ కంప్యూటర్ సర్వీసెస్ లిమిటెడ్ (CCSL) శ్రీ ప్రతాప్ కంజిలాల్ - 9832952602, శ్రీ DD పఖారే - 8898418010 ని కలవండి.

ఆస్తిని తనిఖీ చేయడానికి ఉద్దేశించిన బిడ్డర్లు బ్రాంచ్ హెడ్, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచ్, అన్ని పని దినాలలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల మధ్య సంప్రదించవచ్చు. సంప్రదింపు నంబర్లు 08832441091 & 9390662666.


తేది : 15.02.2024
అధీకృత అధికారి
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

## తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌గా సిరిసిల్ల రాజయ్య బాధ్యతలు స్వీకరణ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ గా సిరిసిల్ల రాజయ్య ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎర్రమంజిల్ లోని కమిషన్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఆయనతో పాటు సంకేపల్లి సుధీర్ రెడ్డి, మల్యుడ్ రమేష్, నెహ్రూ నాయక్ కమిషన్ మెంబర్స్ గా ఛార్జ్ తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఫైనాన్స్ కమిషన్ సెక్రటరీ స్మితా సబర్వాల్ హాజరయ్యారు. గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం కావాలని రాజీవ్ గాంధీ.. ఫైనాన్స్ కమిషన్స్ ఏర్పాటు చేశారని రాజయ్య ఈ సందర్భంగా అన్నారు. గత ప్రభుత్వం ఫైనాన్స్ కమిషన్ ను నిర్వీర్యం చేసిందని.. నిధులు లేక గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు విలవిల్లాడుతున్నాయని మండిపడ్డారు. మూలనపడిన ఫైనాన్స్ కమిషన్ ను సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ధరించారని.. తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా నెరవేరుస్తామని స్పష్టం చేశారు. సోమవారం నుంచే విధులు ప్రారంభిస్తానని వెల్లడించారు. కాగా, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ సీటు ఆశించగా కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ గా అవకాశం ఇచ్చింది. ఛైర్మన్, సభ్యులు రెండేళ్లపాటు ఆ పదవిలో కొనసాగుతారు..ఆయన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేశారు. అయితే, బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి చేతిలో ఓటమి పాలయ్యారు.

# అభివృద్ధి పాలన ఎవరిదో... విధ్వంసం ఎవరిదో



● జగన్ రెడ్డితో చర్చించేందుకు నేను సిద్ధం ● బూటకపు ప్రసంగాలు కాదు... దమ్ముంటే నాతో బహిరంగ చర్చకు జగన్ సిద్ధమా? ఎవరి పాలన స్వర్ణయుగమో... ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దాం? చర్చకు వచ్చే దమ్ముందా జగన్? ● జగన్ సిద్ధం అని సభలు పెట్టి... అశుద్ధం మాటలు చెపుతున్నాడు
● 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్ ● వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారు
● సిఎం వైఎస్ జగన్‌కు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కౌంటర్

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ ఆరాచక, విధ్వంస పాలనపై సీఎంతో చర్చకు తాను సిద్ధం అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వందల కోట్లు ఖర్చు చేస్తూ....అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతూ జగన్ చెబుతున్న అసత్యాల నిగ్గుతేల్చేందుకు తాను సిద్ధం అని చంద్రబాబు నాయుడు ప్రకటించారు. బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు కాదు...దమ్ముంటే నాతో బహిరంగ చర్చకు జగన్ సిద్ధమా? ఏ అంశం మీదైనా..ఎక్కడైనా, ఏ రోజైనా చర్చకు నేను సిద్ధమే అని చంద్రబాబు అన్నారు. ఎవరి పాలన స్వర్ణయుగమో...ఎవరి పాలన రాతియుగమో చర్చిద్దాం..చర్చకు వచ్చే దమ్ముందా జగన్ అంటూ సవాల్ చేశారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్కఛాన్సే జగన్ కు చివరి ఛాన్స్ కానుందని అన్నారు. ఓటమిపై జగన్ కు స్పష్టత రావడంతో మళ్లీ ప్రజలను ఏమార్చడానికి పరదాలు కాస్తా పక్కకు జరిపి ఎన్నికల ముందు రోడ్డెక్కాడని చంద్రబాబు దుయ్యబట్టారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి చెప్పడమా? సహజ వనరుల దోపిడీతో, స్కాం కోసమే స్కీం పెట్టిన విధానాలతో అత్యంత ధనిక ముఖ్యమంత్రి గా మారిన జగన్....పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిది అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జగన్ పాలనలో ఏ మూలన చూసినా అభివృ ద్ధి కాదు...ఏ ఊరుకెళ్లినా జగన్ 5 ఏళ్ల విధ్వంసం పాలనతో నష్టపోయిన ప్రజలు కనిపిస్తున్నారని చంద్రబాబు అన్నారు. సిద్ధం అని సభలు పెడుతూ జగన్ నోటి వెంట అశుద్ధ పలుకులు పలికాడని చంద్రబాబు తీవ్రంగా మండి పడ్డారు. ఓటమి భయంతో 77 మంది ఎమ్మెల్యేలను బదిలీలు అంటూ జగన్ ఇప్పటికే మడతపెట్టాడని...మిగిలిన వైసీపీ ఎమ్మెల్యేలను 50 రోజుల్లో ఇక జనం మడత పెడతారని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాలను మోసం చేసి...సామాజిక ద్రోహం చేసిన జగన్..సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హతే లేదని అన్నారు. జగన్ చెప్పినట్లు రేపు ఎన్నికల్లో ప్రతి బాధిత కుటుంబం వైసీపీని ఓడించేందుకు స్టార్ క్యాంపెయినర్ కాబోతోందని అన్నారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్.టి.సి, స్కూల్ బస్సుల్ని లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారు. సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే జగన్ రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ఫ్రస్టేషన్ తో దాడులు ఎందుకు చేశారు అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్ కు 5 కోట్ల ప్రజలకు మధ్య యుద్ధం అని అన్నారు. టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలు రద్దు చేసిన జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయడానికి జనం కసితో ఉన్నారని అన్నారు. ఎస్.సి., ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించిన జగన్ పై పేదలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తెలుగుదేశం పేరు, నా పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగ భృతి, 11 డిఎస్సీలతో ఇచ్చిన 1.50 లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న బీమా, పండుగ కానుకలు, పెళ్లి కానుకలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, అమరావతి, 16 లక్షల కోట్ల పెట్టుబడులు, 10 లక్షల ఉద్యోగాలు గుర్తుకు వస్తాయి అని చంద్రబాబు గుర్తు చేశారు. మహిళల కోసం 22 పథకాలు తెచ్చిన పార్టీ టీడీపీ అన్నారు. జగన్ రెడ్డి పేరు చెబితే బాబాయిపై గొడ్డలి వేటు, కోడికత్తి శీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా గుర్తొస్తాయన్నారు. జగన్ పేరు చెపితే అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తొస్తాయని దుయ్యబట్టారు. మ్యానిఫెస్టోలో మద్య నిషేధం అని చెప్పి...తరువాత దాన్ని మద్య నియంత్రణ అని మార్చి..రూ.1.50లక్షల కోట్ల మద్యం అమ్మిన జగన్ విశ్వసనీయత గురించి చెపితే జనం నమ్మాలా అని ప్రశ్నిచారు. 98 శాతం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు అని జగన్ చెవుతున్న మాటలు పూర్తిగా బూకటం అని....ధరలు, పన్నులు, చార్జీలు, అప్పుల బాధుడుతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపడం నిజం అని అన్నారు. నిన్నటి వరకు పరదాల్లో తిరిగిన జగన్....9 సార్లు కరెంట్ చార్జీలు పెంచిన జగన్....పేదల గురించి ఎన్నికల సమయంలో మాయ మాటలు చెవుతున్నాడని ఎద్దేవా చేశారు. రైతు భరోసాలో జగన్ ఇచ్చింది రూ.37వేలు మాత్రమే. రైతు రుణమాఫీ ద్వారా ఒకే సారి మేం రూ.50 వేలు ఇచ్చింది వాస్తవం కాదా...ఎన్నికల సమయంతో మిగిలిన మొత్తం అందకుండా నాడు జగన్ కుట్రలు చేసింది నిజం కాదా అని చంద్రబాబు ప్రశ్నించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి, రైతుల సబ్సిడీల నిలిపివేసిన జగన్ కు అసలు రాయలసీమలో సభ పెట్టే అర్హతే లేదని అన్నారు. విభజన అనంతరం తెలుగుదేశం ప్రభుత్వ హయంలో అనేక అడ్డంకులు సవాళ్ళు అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకువెళితే.... జగన్ తన విధ్వంస పాలనతో విభజన కంటే ఎక్కువ నష్టం చేశారని చంద్రబాబు అన్నారు. టీడీపీ హయాంలో 14 శాతం ఉండే వృద్ధిరేటు...ఈ ప్రభుత్వం వచ్చాక 10.93 శాతానికి పడిపోయిందని, వైసీపీ ప్రభుత్వ హయంలో వృద్ధి రేటు 4.06 శాతం తగ్గింది, టాక్స్ రూపంలో ప్రభుత్వానికి ఏడాదికి రూ.30 వేల కోట్లు ఆదాయానికి గండి పడిందన్నారు. విభజన జరిగినప్పుడు మనకంటే తెలంగాణ 35 శాతం అధికంగా తలసరి ఆదాయం ఉంటే...2014 తర్వాత ఏపీలో సుపరిపాలన ద్వారా వ్యత్యాసాన్ని 27.5 శాతానికి తగ్గించామని వివరించారు. ఇప్పుడు జగన్ నిర్వాకం వల్ల ఏపీ తలసరి ఆదాయం తెలంగాణతో పోల్చితే 44 శాతం తక్కువగా ఉందని, అభివృద్ధి లేక ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోవడమే దీనికి కారణం అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో అక్రమ కేసులు, అధికార దుర్వినియోగం తప్ప జగన్ సాధించింది శూన్యం అని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించిన ప్రతిపక్షాలకు సమాధానం చెప్పలేకే కేసులతో వేధిస్తున్నారని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాన్ పై తాజాగా కేసు పెట్టడాన్ని ఆయన ఈ సందర్భంగా ఖండిచారు. జగన్ కేసులు పెట్టినా....దాడులు చేసినా ప్రశ్నించే గళాలను అణిచివేయలేదని...ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని తమ జీవితాలు నాశనం చేసిన ఫ్యాన్ రెక్కలు విరగొట్టడానికి జనంతో కసితో ఉన్నారని చంద్రబాబు అన్నారు.

## సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్న నారా లోకేష్



సింహాచలం, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. సింహాద్రి అప్పన్న స్వామి దర్శనం కోసం ఆలయానికి విచ్చేసిన లోకేష్కు అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో కప్పస్తంభం ఆలింగనం చేసుకున్న లోకేష్ బేడ మండపం వద్ద ప్రదక్షిణ చేశారు. అనంతరం లోకేష్ అంతరాలయంలోని స్వామిని దర్శించుకున్నారు. లోకేష్ పేరిట అర్చకులు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి దర్శనం అనంతరం అధికారులు లోకేష్కు స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు. లోకేష్తోపాటు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, పల్లా శ్రీనివాస్, అదితి గజపతి, పీవీ నరసింహం టీడీపీ నాయకులు కూడా స్వామివారిని దర్శించుకున్నారు. కాగా విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం కృష్ణరాయపురం, భీమిలి నియోజకవర్గ పరిధిలోని చిట్టివలస, విజయనగరం జిల్లా సోంపురంలో శనివారం లోకేష్ శంఖారావం యాత్ర నిర్వహించారు.

## రాబోయే ప్రజాప్రభుత్వంలో రవాణారంగాన్ని ఆదుకోండి

### యువనేత లోకేష్‌కు టూరిస్ట్ బస్ ఓనర్ల వినతిపత్రం



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : త్వరలో టిడిపి-జనసేన ఆధ్వర్యాన ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక టూరిస్ట్ బస్, కాంట్రాక్ట్ క్యారియర్ యజమానులను ఆదుకోవాలని ఉత్తరాంధ్ర టూరిస్ట్ బస్ ఓనర్స్ అండ్ కాంట్రాక్ట్ కేరియర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. విశాఖ ఈస్ట్ శంఖారావం సభా ప్రాంగణంలో టూరిస్ట్ బస్ ఓనర్లు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక గత ఉమ్మడి జిల్లాలను రెండు,మూడు జిల్లాలుగా విభజించి ప్రతిజిల్లాకు ట్యాక్స్ కట్టాలని జిఓ ఇచ్చారు. గతంలో ప్రతిసీటుకు వెయ్యిరూపాయలు చెల్లిస్తే, ఇప్పుడు 1510రూపాయలు కట్టాల్సి వస్తోంది. 40సీట్లు ఉన్న బస్సుకు అదనంగా రూ. 20,400 చెల్లించాల్సి వస్తోంది. అలాగే గత టిడిపి ప్రభుత్వంలో ప్రతి బస్సుకు కేవలం రూ.200 గ్రీన్ ట్యాక్స్ ఉండగా ఇప్పుడు దానిని ఏకంగా 6వేలకు పెంచేశారు. కరోనా తర్వాత రవాణా రంగం తీవ్ర ఆటుపోట్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో అడ్డగోలుగా పన్నుల భారం మోపడంవల్ల మా పరిస్థితి గోరుచుట్టుపై రోకటిపోటులా తయారైంది. దీనికితోడు సరైన రోడ్లు లేని కారణంగా బస్సులు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. రవాణారంగంపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. రాబడికన్నా ఖర్చు పెరిగిపోయిన పరిస్థితి నెలకొంది. మీరు అధికారంలోకి వచ్చాక రవాణారంగాన్ని పెద్దమనసుతో ఆదుకోవాలని టూరిస్ట్ బస్ ఓనర్లు విన్నవించారు. యువనేత లోకేష్ స్పందిస్తూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రవాణారంగాన్ని అడ్డగోలు పన్నులతో తీవ్రంగా దెబ్బతీశారు. రాబోయే ప్రజాప్రభుత్వం దేశం మొత్తమ్మీద అతితక్కువ పన్నులు ఉండేవిధంగా రవాణాపన్నులను సవరిస్తుందని భరోసా ఇచ్చారు.

## దక్షిణాఫ్రికాలో ఆఫ్రికన్ సమ్మిట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:వరల్డ్ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ వ్యాపార విస్తరణ పర్యటనలో భాగంగా దక్షిణాఫ్రికాలో భారత కౌన్సిల్ జనరల్తో సమావేశమైంది. దక్షిణాఫ్రికాలోని భారత కౌన్సిల్ జనరల్ మహేశ్ తో 15 మంది సభ్యులతో కూడిన డబ్ల్యూటీఐటీసీ బృందం భేటీ జరిగింది. డబ్ల్యూటీఐటీసీ ఛైర్మన్ సందీప్ మఖ్తల సారథ్యంలోని ఈ బృందం నిర్వహించిన విస్తృత సమావేశంలో భారతదేశం మరియు దక్షిణాఫ్రికాల మధ్య టెక్నాలజీ ఎక్సేంజ్, వ్యాపారం, వివిధ రంగాల్లో ఒప్పందాలు వంటి అంశాలపై చర్చించారు.జౌహనస్బర్గ్లో ఉన్న దక్షిణాఫ్రికాలో భారత కౌన్సిల్ కార్యాలయంలో కౌన్సిల్ జనరల్తో డబ్ల్యూటీఐటీసీ బృందం సమావేశమైంది. డబ్ల్యూటీఐటీసీ బృందానికి చెందిన ముఖ్యులు కిశోర్ వుల్లూరి, నాగరాజ్ గుర్రాల, రెలాన్ రంజన్, ప్రవీణ్ మీరెడ్డి, వెంకట్ ఓరుగంటి, జయదీప్ మథరాశి, విక్రాంత్ మూల, తుమ్మల గౌతమ్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇరు దేశాల మధ్య టెక్నాలజీ అంశాలలో సమన్వయం, వ్యాపార అంశాల్లో పరస్పర ప్రయోజనాలు, నూతన వ్యాపార అవకాశాల అన్వేషణ వంటివి ఈ సందర్భంగా విపులంగా చర్చించారు. ఈ సమావేశం సందర్భంగా మహేష్ ఇండియా మరియు దక్షిణాఫ్రికా దేశాల యొక్క ప్రయోజనాల కోసం డబ్ల్యూటీఐటీసీ బృందం చూపిస్తున్న ప్రత్యేక చొరవను ప్రశంసించారు. దీంతోపాటుగా తన వంతు సహాయ సహకారాలు అందించనున్నట్లు హామీ ఇచ్చి డబ్ల్యూటీఐటీసీ ఆఫ్రికన్ సమిట్కు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ సమిట్ ద్వారా ఇరు దేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ఔత్సాహికుల మధ్య అర్థవంతమైన చర్చలు జరిగి కలిగే ప్రయోజనాల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సమిట్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. దక్షిణాఫ్రికాలో భారత కౌన్సిల్ జనరల్ శ్రీ మహేశ్తో సమావేశం ద్వారా టెక్నాలజీ రంగంలో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత విస్తృతి చెందనున్నాయని డబ్ల్యూటీఐటీసీ బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. ఆవిష్కరణలు, ఒప్పందాలు, ప్రపంచ ఐటీ రంగంలో ఇరు దేశాల వృద్ధి చోటుచేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేసింది. డబ్ల్యూటీఐటీసీ ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో తమ ముద్రతో ముందుకు సాగడమే కాకుండా ఆవిష్కరణలు మరియు వ్యాపార సంబంధ అంశాల్లో కృషి కొనసాగించనుంది.

## రుషికొండను నాశనం చేసి సీఎం కోసం ప్యాలెస్ కట్టారు



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : విశాఖ ఈస్ట్లో నిర్వహించిన శంఖారావం సభలో వైసీపీ ప్రభుత్వంపై ఆయన విమర్శలు కురిపించారు. విశాఖపట్నంలో దేశంలోనే అత్యంత చారిత్రాక ప్రాధాన్యత కలిగిన రుషికొండను నాశనం చేసి సీఎం జగన్ కోసం ప్యాలెస్ కట్టారని జనసేన నాయకుడు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ ఆరోపించారు. విశాఖ ఈస్ట్లో నిర్వహించిన శంఖారావం సభలో వైసీపీ ప్రభుత్వంపై ఆయన విమర్శలు కురిపించారు. విశాఖలో బీచ్ను కాపాడాల్సిన బాధ్యత రాబోయే ప్రభుత్వంపై ఉందని చెప్పుకొచ్చారు. సింహాచలం దేవస్థానం భూములకు సంబంధించిన చిక్కుముడిని విప్పి సమస్యను పరిష్కరించాలని ఆయన అన్నారు. విశాఖ ఈస్ట్ నియోజక వర్గంలో ఒక గ్రామసింహం పులిలా ఫీలవుతోందని మండిపడ్డారు. 70 వేల మెజారిటీతో వెలగపూడి రామకృష్ణ బాబును గెలిపించి ఆ గ్రామ సింహాన్ని బంగాళాఖాతంలో కలువుతామని అన్నారు. రెడ్ బుక్లో ఆ గ్రామసింహం పేరును ఎక్కించాల్సిందిగా కోరుతున్నానని చెప్పారు. రక్తం దారబోసైనా సరే విశాఖ ఈస్ట్లో రామకృష్ణ బాబును అఖండ మెజారిటీతో గెలిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## బీసీ, ఎస్టీలకు డిప్యూటీ సీఎం, 6 మంత్రి పదవులను కేటాయించాలి

● 10 ఎంపీ సీట్లను బీసీలకు కేటాయించాలి
● బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సామాజిక న్యాయంపై దృష్టిసారిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో బీసీ,ఎస్టీలకు ఉప ముఖ్యమంత్రిగా అవకాశాన్ని కల్పించాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. 58 సంవత్సరాల ఉమ్మడి రాష్ట్ర పాలనలో పదేళ్ళ తెలంగాణ పాలనలో బీసీలు ఎస్టీలు ముఖ్యమంత్రిగా అవకాశానికి నోచుకోలేకపోయారని , సామాజిక సమానత్వానికై పాటు బడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఈ వర్గాలకు ఉపముఖ్యమంత్రి అవకాశాన్ని కల్పించి ఈ వర్గాల రాజకీయ ఎదుగుదల పట్ల తమ నిబద్ధతను చూపాలన్నారు.తెలంగాణలో ప్రభుత్వం మారినా నేటికీ బీసీలపై అవకాశాలపరంగా వివక్ష కొనసాగుతూనే ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.. గత ప్రభుత్వంలో బీసీలకు నాలుగు మంత్రి పదవులు దక్కగా కాంగ్రెస్ పాలనలో నేడు కేవలం రెండు మంత్రి పదవులు మాత్రమే బీసీల చేతుల్లో ఉన్నాయన్నారు.. మంత్రి పదవుల్లో ప్రాతినిధ్యం లేని కులాలకు చెందిన వాకిటి శ్రీహరి ముదిరాజ్, వీర్లపల్లి శంకర్, బీర్ల ఐలయ్య , మఖన్ సింగ్, ఆది శ్రీనివాస్ లేదా అపారమైన అనుభవం ఉన్న మహేష్ కుమార్ గౌడ్ లకు అవకాశం కల్పించాలన్నారు.రాష్ట్రంలో పెరుగుతున్న అప్పులు సామాన్య బలహీన వర్గాల ప్రజలపై తీవ్రపరిణామాలను చూపుతున్నాయని దాసు సురేశ్ ఆవేదన వ్యక్తం చేసారు. కాంట్రాక్టులు , కమీషన్లు ,ప్రాధాన్యత గలిగిన అధికార పోస్టుల ద్వారా రాష్ట్రంలో ఆస్తులు అగ్రవర్ణాలకు , అప్పులు బలహీన వర్గాలకు పెరుగుతున్నాయన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర అప్పు 7.33 లక్షల కోట్లు కాగా కాళేశ్వరంలో అదనపు టిఎంసి కోసం గత ప్రభుత్వం వెచ్చించింది లక్షా నలభై వే కోట్లు అయితే ప్రతి సంవత్సరం అప్పులకు వడ్డీ రూపంలో చెల్లించడానికి 14 వేల కోట్లు ఖర్చు అవుతుండగా దీని భారం పేద, బలహీనవర్గాల మీద పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.
అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పరస్పర ఆరోపణలే తప్ప అవినీతి అధికారులు, నాయకులపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.. ప్రభుత్వం నియమించుకున్న సలహాదారులు ఉన్నత స్థాయి పదవులను కేవలం ఒకే సామాజిక వర్గానికి కట్టబెట్టడం, ప్రాతినిధ్యం ఇవ్వడం సమసమాజ నిర్మాణానికి విఘాతకరమన్నారు.

## ఎన్నికల సమర శంఖం పూరించనున్న తెలంగాణ బీజేపీ

● మంగళవారం నుంచి విజయ సంకల్ప యాత్రలు ● ప్రచార రథాలకు పూజ చేయనున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ● ఐదు క్లస్టర్లలో ఒకేసారి బస్సుయాత్రల ప్రారంభానికి ఏర్పాట్లు
● ముఖ్య అతిథులుగా అస్సాం సీఎం, గోవా సీఎం, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ తదితరులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ తెలంగాణలో ఎన్నికల సమర శంఖం పూరించేందుకు సిద్ధమైంది. తెలంగాణలోని 17 స్థానాల్లో మెజార్టీ సీట్లు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ఆ పార్టీ ప్రజల వద్దకు వెళ్లనుంది. ఈ మేరకు రేపటి నుంచి చేపట్టే విజయ సంకల్ప యాత్రలకు ఆ పార్టీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సోమవారం కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయంలో ప్రచార రథాలను ప్రారంభించి ప్రత్యేక పూజలు చేయనున్నారు.

**వేల కిలోమీటర్ల యాత్ర..:** ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటాలనే ఉద్దేశంతో తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలు, 119 అసెంబ్లీ స్థానాలు చుట్టేయాలని కమలం పార్టీ ప్రణాళిక రచించింది. ఈ మేరకు17 పార్లమెంట్ స్థానాలను 5 క్లస్టర్లుగా విభజించింది. ఐదు క్లస్టర్లలో భాగంగా మొత్తం 4,238 కిలోమీటర్ల మేర ఈ రథయాత్రలు సాగనున్నాయి. యాత్రల ముగింపు సభకు ప్రధాని మోదీ రాబోతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి..పార్టీ సీనియర్ నేతల నాయకత్వంలో విజయ సంకల్ప యాత్రలకు రాష్ట్ర ప్రముఖులు నేతృత్వం వహించనున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ బండి సంజయ్, ఎంపీ డా.కె. లక్ష్మణ్, పార్టీ సీనియర్ నేతలు, డీకే అరుణ, ఈటల రాజేందర్ ఇతర నాయకులు ఆయా క్లస్టర్ల పరిధిలో పాల్గొననున్నారు. పదేళ్లలో ప్రధాని మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలు, ప్రతిపక్షాల వైఫల్యాలను విజయ సంకల్ప యాత్రలతో ప్రజలకు వివరించనున్నారు. కాగా బస్సు యాత్రల సందర్భంగా ఆయా చోట్ల నిర్వహించే కార్నర్ మీటింగ్ లకు బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, జాతీయ పార్టీ నేతలు హాజరు కానున్నారు.

**యాత్రల ప్రారంభం.. ముగింపు :** కొమురం భీం క్లస్టర్: ఆదిలాబాద్ జిల్లా ముథోల్ లో అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ బస్సు యాత్రను ప్రారంభిస్తారు. ఈ యాత్ర.. 21 అసెంబ్లీ నియోజకవర్గాలను, 3 పార్లమెంట్ నియోజకవర్గాలను కవర్ చేస్తూ నిజామాబాద్ జిల్లా బోధన్ లో ముగుస్తుంది. రాజేశ్వరి క్లస్టర్: వికారాబాద్ జిల్లా తాండూర్ లో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ బస్సు యాత్రను ప్రారంభిస్తారు. ఈ యాత్ర 28 అసెంబ్లీ నియోజకవర్గాలు, 4 పార్లమెంట్ నియోజకవర్గాలను కవర్ చేస్తూ కరీంనగర్ లో ముగుస్తుంది. భాగ్యలక్ష్మి క్లస్టర్: భువనగిరిలో ప్రారంభమయ్యే బస్సు యాత్ర 3 పార్లమెంట్ నియోజకవర్గాలు 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ.. హైదరాబాద్ లో ముగుస్తుంది. కాకతీయ భద్రకాళీ క్లస్టర్: భద్రాచలంలో మొదలయ్యే బస్సుయాత్ర.. 3 పార్లమెంట్ నియోజకవర్గాలు, 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ములుగు జిల్లాలో ముగుస్తుంది.. కృష్ణమ్మ క్లస్టర్: కృష్ణా నది మక్తల్ వద్ద బస్సు యాత్రను కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించనున్నారు. ఈ బస్సు యాత్ర 3 పార్లమెంట్ నియోజకవర్గాలు, 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ నల్గొండలో ముగుస్తుంది.

## 25న జరగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలి

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఈ నెల 25న నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఏపీపీఎస్సీ గ్రూప్-2, ఎస్బీఐ క్లర్క్ మెయిన్స్ పరీక్షలు రెండూ ఒకేరోజున ఉండడంతో అభ్యర్థులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా ఆరేళ్ల తర్వాత ప్రకటించిన గ్రూప్ 2 పరీక్ష, ఎస్బీఐ పరీక్షలు ఒకేసారి వచ్చాయని, కాబట్టి ఏపీపీఎస్సీ అధికారులు తక్షణమే స్పందించి పరీక్షను వాయిదా వేయాలని సూచించారు.

## విశాఖను వైసీపీ ప్రభుత్వం గంజాయిమయం చేసింది



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రశాంతమైన విశాఖపట్నం నగరాన్ని వైసీపీ ప్రభుత్వం వచ్చాక గంజాయిమయం చేశారని శంఖారవం సభలో టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఆరోపించారు. విశాఖ నగరంలో వైసీపీ నేతలు యథేచ్ఛగా భూకబ్జాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. విశాఖలో రూ.45వేల కోట్ల విలువైన భూములను వైసీపీ పెద్దలు ఆక్రమించారని చెప్పారు. చంద్రబాబు నాయుడు ఇక్కడ అందించిన సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. అందువల్లే గత ఎన్నికల్లో రాష్ట్రమంతా వైసీపీగెలిచినా విశాఖలో మాత్రం నాలుగు స్థానాల్లోనూ టీడీపీ విజయం సాధించిందని గుర్తు చేశారు. రాబోయేది టీడీపీ-జనసేన ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుని ఆక్రమించుకున్న భూములను స్వాధీనం చేసుకుంటామని అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని వైసీపీ కార్యాలయంగా మార్చేశారని రామకృష్ణ మండిపడ్డారు. విశాఖ రూరల్లోని ఒక గ్రామాన్నే విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో మింగేశారని ఆరోపించారు. నగరపరిధిలో వెయ్యికోట్ల టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగిందని చెప్పారు. సింహాచలం భూములకు సంబంధించి 229 జీఓను మన ప్రభుత్వం వచ్చాక అమలుచేయాలని అన్నారు. కనీసం మినీస్టేడియం కూడా కట్టలేని స్థితిలో వైసీపీ అసమర్థ పాలకులు ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ప్రభుత్వం వచ్చాక విశాఖపట్నాన్ని మళ్లీ అభివృద్ధి పట్టాలు ఎక్కించాలని కోరుకుంటున్నట్టు వెలగపూడి రామకృష్ణ చెప్పారు.

## 30 వేల డీఎస్సీ పోస్టులను వెంటనే విడుదల చేయాలి

### మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇంటిని ముట్టడించిన కాంగ్రెస్ నేతలు

విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : మెగా డీఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మిందిలోని ఏపీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇంటిని కాంగ్రెస్ పార్టీ ముట్టడించింది. మంత్రి ఇంటిని ముట్టడించిన వారిలో ఉమ్మడి విశాఖ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులతో పాటు ఎన్ఎస్యుఐ నాయకులు ఉన్నారు. వెంటనే 30 వేల డీఎస్సీ పోస్టులను విడుదల చేయాలని వారు నినాదాలు చేశారు. అలాగే పది లక్షల నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్న అందరూ మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. అవసరమైతే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంటిని కూడా ముట్టడిస్తామని కాంగ్రెస్ నేతలు తెలిపారు. దీంతో ఆందోళన చేస్తున్న 60 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు స్టేషన్కు తరలించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇంటి వద్ద భారీ భద్రత ఏర్పాటుచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇస్తామని చెప్పిన వైసీపీ ఇటీవల కేవలం 6,100 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకోవడంతో జగన్ ప్రభుత్వంపై అంతటా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.





# మహోన్నతులకు జ్ఞానపీఠం

## ఉర్దూ కవి, సంస్కృత పండితులకు దక్కిన గౌరవం

**ప్రముఖ ఉర్దూ కవి గుల్జార్, సంస్కృత పండితుడు జగద్గురు రామభద్రాచార్యలు 2023 సంవత్సరానికి సంబంధించిన 58వ జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికయ్యారు. వారిని ఎంపిక చేసినట్లు శనివారం అవార్డు కమిటీ ప్రకటించింది. 'రెండు భాషల్లో ప్రముఖ రచయితలైన ఇద్దరికి జ్ఞానపీఠ్ ఇవ్వాలని నిర్ణయించాం. సంస్కృత సాహితీవేత్త జగద్గురు రామభద్రాచార్య, ఉర్దూ కవి గుల్జార్‌లను ఈ అవార్డుకు ఎంపిక చేశాం' అని కమిటీ వివరించింది. 1944లో ఏర్పాటైన జ్ఞానపీఠ్ అవార్డును భారతీయ సాహిత్యంలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన వారికి ఏటా ఇస్తుంటారు. సంస్కృత భాషకు ఈ అవార్డు దక్కడం ఇది రెండోసారి. ఉర్దూకు ఐదోసారి ఈ అవార్డు దక్కింది. అవార్డు కింద రూ.21 లక్షల నగదు, వాగ్దేవి విగ్రహం, ప్రశంసపత్రం అందజేస్తారు. జ్ఞానపీఠ్ అవార్డు ఎంపిక కమిటీ ఛైర్మన్‌గా ప్రతిభా రాయ్, సభ్యుల్లో తెలుగు జర్నలిస్టు ఎ.కృష్ణారావు ఉన్నారు.**



## 22 భాషల పండితుడు


జగద్గురు రామానందాచార్య స్వామి రాంభద్రాచార్య ఒక భారతీయ హిందూ ఆధ్యాత్మిక నాయకుడు, విద్యావేత్త, సంస్కృత పండితుడు, బహుభాషావేత్త, కవి, రచయిత, వచన వ్యాఖ్యాత, తత్వవేత్త, స్వరకర్త, గాయకుడు, నాటక రచయిత మరియు భారతదేశంలోని చిత్రకూట్‌లో ఉన్న కథా కళాకారుడు. ఆయన నలుగురు ప్రస్తుత జగద్గురు రామానందాచార్యులలో ఒకరు, మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్‌లో ఉన్న తులసీ పీఠ్ వ్యవస్థాపకుడిగా, పీఠాధిపతిగా జగద్గురు రామభద్రాచార్య ఉన్నారు. . రామభద్రాచార్య అసలు పేరు గిరిధర మిశ్ర. విద్యావేత్తగా, రచయితగా 100కిపైగా పుస్తకాలను రాశారు. రెండు నెలల వయసులో 'ట్రాకోమా' అనే అంటు వ్యాధితో కంటి చూపు కోల్పోయారు. చిన్నతనం నుంచి తాతయ్య ఇంట్లోనే చదువుకున్నారు. ఐదేళ్ల వయసులో భగవద్గీత మొత్తం కంఠస్థం చేసి ఎనిమిదేళ్ల వయసులో రామచరిత్మానాలు పూర్తిగా కంఠస్థం చేశారు. పదిహేడేళ్ల వయస్సు వరకు అధికారిక విద్య లేదు మరియు నేర్చుకోవడానికి లేదా కంపోజ్ చేయడానికి బ్రెయిలీ లేదా మరే ఇతర సహాయాన్ని ఉపయోగించలేదు.

1971లో గిరిధర్ వ్యాకరణంలో ఉన్నత చదువుల కోసం వారణాసిలోని సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయంలో చేరాడు. అతను 1974లో శాస్త్రి (బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్) డిగ్రీ చివరి పరీక్షలో అగ్రస్థానంలో నిలిచాడు, ఆపై అదే ఇన్‌స్టిట్యూట్‌లో ఆచార్య (మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్) డిగ్రీకి చేరాడు. తన మాస్టర్స్ డిగ్రీని అభ్యసిస్తున్నప్పుడు, అతను ఆల్-ఇండియా సంస్కృత కాన్ఫరెన్స్‌లో వివిధ జాతీయ పోటీలలో పాల్గొనడానికి న్యూ ఢిల్లీని సందర్శించాడు, అక్కడ అతను వ్యాకరణ, సాంఖ్య, న్యాయ, వేదాంత మరియు సంస్కృత అంతాక్షరిలలో ఎనిమిది బంగారు పతకాలలో ఐదు గెలుచుకున్నాడు. అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ, ఉత్తరప్రదేశ్‌కు చల్వైజయంతి ట్రోఫీతో పాటు ఐదు బంగారు పతకాలను గిరిధర్‌కు అందించారు. అతని సామర్థ్యాలకు ముగ్ధుడై, గాంధీ అతని కళ్ళకు చికిత్స కోసం యునైటెడ్ స్టేట్స్‌కు తన స్వంత ఖర్చుతో అతనిని పంపడానికి ముందుకొచ్చాడు, కానీ గిరిధర్ ఈ ప్రతిపాదనను తిరస్కరించాడు, అంధత్వానికి గురైన రామభద్రాచార్య, దివ్యాంగుల కోసం చిత్రకూట్ లో విద్యాపీఠం ప్రారంభించారు . ఈ చిత్రకూట్‌లోని జగద్గురు రాంభద్రాచార్య వికలాంగ విశ్వవిద్యాలయానికి వ్యవస్థాపకుడు మరియు జీవితకాల ఛాన్సలర్, ఇది నాలుగు రకాల వికలాంగ విద్యార్థులకు ప్రత్యేకంగా గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను అందిస్తుంది.


బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ఆయన హిందూ ఆధ్యాత్మిక గురువుగానూ గుర్తింపు పొందారు. విద్యావేత్త, రచయితగానూ సుప్రసిద్ధుడు. 240 వరకూ పుస్తకాలు, ఇతిహాసాలను రచించారు. ప్రస్తుతమున్న నలుగురు జగద్గురువులైన రామభద్రాచార్యల్లో ఆయన ఒకరు. 1982 నుంచి ఆయన ఈ హోదాలో ఉన్నారు. ఆయన 22 భాషల్లో పండితుడు. అతని కథా కార్యక్రమాలు భారతదేశంలోని వివిధ నగరాల్లో మరియు ఇతర దేశాలలో క్రమం తప్పకుండా జరుగుతాయి మరియు శుభ్ టివి సంస్కార్ టివి మరియు సనాతన్ టివి వంటి టెలివిజన్ ఛానెల్‌లలో ప్రసారం చేయబడతాయి సంస్కృతం, హిందీ, అవధీ, మైథిలీ తదితర పలు భాషల్లో రచనలు చేశారు. 2015లో ఆయనకు పద్మ విభూషణ్ పురస్కారం దక్కింది అంతేకాదు సంస్కృత భాషకు చేసిన కృషికి గాను జగద్గురు రామభద్రాచార్య ను అత్యున్నత సాహిత్య పురస్కారానికి ఎంపిక చేశారు












## కవిత్వంలో దిట్ట


గుల్జార్‌గా సుప్రసిద్ధుడైన సంపూరన్ సింగ్ కల్రా (89) హిందీ సినీ సంగీత ప్రపంచంలో ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. శైలేంద్ర మరియు బిమల్ రాయ్ సినిమాలలో చేరమని ప్రోత్సహించారు. గుల్జార్ చలనచిత్ర దర్శకులు బిమల్ రాయ్ మరియు హృషికేష్ ముఖర్జీ ఆధ్వర్యంలో తన కెరీర్‌ను ప్రారంభించాడు అతను బాందిని (1963) చిత్రానికి సంగీత దర్శకుడితో పాటల రచయితగా తన వృత్తిని ప్రారంభించాడు. చలనచిత్రాలలో, అతను బిమల్ రాయ్‌తో సహా పనిచేసిన సాహిత్యానికి దగ్గరయ్యారు. వీరి చిత్రాలు చాలా వరకు సాహిత్య రచనలపై ఆధారపడి ఉన్నాయి ఈ సినిమాలోని మిగిలిన పాటలను రాసిన శైలేంద్ర, లతా మంగేష్కర్ పాడిన "మోరా గోరా అంగ్ లేలే" పాట సూపర్ హిట్ కావటంతొ మరిన్ని పాటలు రాయమని గుల్జార్‌ను అభ్యర్థించారు. లతా.. అలా ప్రారంభమైన రచనా వ్యాసంగం బాలీవుడ్ సినిమారంగంలో రచయితగా గుల్జార్ ప్రత్యేక ముద్ర వే సేలా చేసింది, ఆపై ఆశీర్వాద్, ఆనంద్ మరియు ఖామోషి వంటి చిత్రాలకు డైలాగ్స్ మరియు స్క్రీన్‌ప్లే రాసిన తర్వాత, గుల్జార్ తన మొదటి చిత్రం మేరే అప్నే (1971)కి దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం తపన్ సిన్హా బెంగాలీ చిత్రం అపంజన్ (1969)కి రీమేక్. మీనా కుమారి ప్రధాన పాత్ర పోషించారు. తదుపరి పలు చిత్రాలకు దర్శకుడిగా పనిచేసారు. విశాల్ భరద్వాజ్‌తో కలిసి జంగిల్ బుక్, ఆలిస్ ఇన్ వండర్‌ల్యాండ్, హలో జిందగీ, గుచ్చే మరియు పొట్లీ బాబా కీ వంటి అనేక దూరదర్శ న్ టీవీ సిరీస్‌లకు గుల్జార్ సాహిత్యం మరియు సంభాషణలు రాశారు. అతను ఇటీవల పిల్లల ఆడియోబుక్ సిరీస్ కరాడి టేల్స్ కోసం వ్రాసాడు మరియు వివరించాడు గుల్జార్ ఆరుషితో కూడా అనుబంధం కలిగి ఉన్నాడు, ఏక్లవ్య ఫౌండేషన్ మధ్యప్రదే శ్‌లోని భోపాల్‌లో విద్యా రంగంలో పనిచేస్తున్న చక్‌మక్ పత్రికకు కథలు, కవిత్వం రాశారు. గుల్జార్ బాలీవుడ్ చిత్రాలైన ఆనంద్, మేరే అప్నే, ఓంకార మరియు మరెన్నో చిత్రాలలో కూడా పనిచేశారు.

ఉర్దూ కవిత్వంలోనూ ఆయన దిట్ట. గుల్జార్‌కు 2002లో సాహిత్య అకాడమీ అవార్డు దక్కింది. 2004లో పద్మభూషణ్ అవార్డుతో ఆయనను కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. హిందీ చిత్రసీమలో చేసిన కృషికి గుర్తింపుగా 2013లో ఆయనను దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. 5 జాతీయ చలనచిత్ర అవార్డులను ఆయన దక్కించుకు న్నారు. స్లమ్‌డాగ్ మిలియనీర్‌లో ఆయన రాసిన 'జై హో' పాటకు 2009లో ఆస్కార్ అవార్డు వచ్చింది. 2010లో గ్రామీ అవార్డుకు ఆ పాట ఎంపికైంది. మాచిస్ (1996), ఓంకార (2006), దిల్ సే (1998), గురు (2007) చిత్రాల్లో ఆయన రాసిన పాటలకు ఎంతో పేరు ప్రఖ్యాతులొచ్చాయి. గుల్జార్ దర్శకుడిగానూ రాణించారు. కోషిష్ (1972), పరిచయ్ (1975), ఇజాజత్ (1977) చిత్రాలతోపాటు టీవీ సీరియల్ మీర్జా గాలిబ్‌కు (1988) ఆయన దర్శకత్వం వహించారు. సినీ ప్రయాణంతోపాటు సాహిత్యంలోనూ గుల్జార్ అనేక మైలురాళ్లను అధిగమించారు. కవితలనూ కొత్త పుంతలు తొక్కించారు. మూడు లైన్లతో పద్యాలను రచించి చరిత్ర సృష్టించారు. ఇప్పటికీ చిన్న పిల్లల కవిత్వంపై ఆయన పని చేస్తున్నారు. . కవిత్వంలో 'త్రివేణి' అనే కొత్త శైలిని ఆవిష్కరించారు. ఆయన గత కొంత కాలంగా బాలల కవిత్వంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గుల్జార్ ప్రసిద్ధ రచనలు చాంద్ పుఖ్‌రాజ్ కా, రాత్ పష్మినే కి , పంచ్ పాంచ్ పచత్తర్. .









## జ్ఞానపీఠ్ అవార్డు చరిత్ర

1944లో స్థాపించబడిన జ్ఞానపీఠ్ అవార్డును భారతీయ సాహిత్యానికి చేసిన విశిష్ట సేవలకు అందజేస్తారు. ఈ అవార్డును సంస్కృత భాషకు రెండోసారి, ఉర్దూ భాషకు ఐదోసారి అందజేస్తున్నారు. అవార్డు కింద రూ.21 లక్షల ప్రైజ్ మనీ, వాగ్దేవి విగ్రహం, ప్రశంసా పత్రం అందిస్తారు.జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రతిభా రాయ్ నేతృత్వంలోని ఎంపిక కమిటీ అవార్డు గ్రహీతలను నిర్ణయించింది.

సెలక్షన్ కమిటీలోని ఇతర సభ్యులలో మాధవ్ కౌశిక్, దామోదర్ మావ్జో, ప్రొఫెసర్ సురంజన్ దాస్, ప్రొఫెసర్ పురుషోత్తం బిల్మలే, ప్రఫుల్ల శిలేదార్, ప్రొఫెసర్ హరీష్ త్రివేది, ప్రభా వర్మ, డాక్టర్ జానకీ ప్రసాద్ శర్మ, ఎ. కృష్ణారావు, జ్ఞానపీఠ అధ్యక్షుడు మధుసూదన్ ఆనంద్ ఉన్నారు. 2022 సంవత్సరానికి గానూ ఈ ప్రతిష్టాత్మక అవార్డు గోవా రచయిత దామోదర్ మావ్జోకు లభించింది.

### కమిటీ నిర్ణయం

జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రతిభా రాయ్ అధ్యక్షతన జరిగిన సెలక్షన్ కమిటీ ఈ అవార్డు గ్రహీతలను నిర్ణయించింది. సెలక్షన్ కమిటీలోని ఇతర సభ్యులు మాధవ్ కౌశిక్, దామోదర్ మౌజో, ప్రొఫెసర్. సురంజన్ దాస్, ప్రొఫెసర్ పురుషోత్తం బిల్మలే, ప్రఫుల్ శిలేదార్, ప్రొఫెసర్ హరీష్ త్రివేది, ప్రభా వర్మ, డాక్టర్ జానకీ ప్రసాద్ శర్మ, ఎ కృష్ణారావు మరియు జ్ఞానపీఠ డైరెక్టర్ మధుసూదన్ ఆనంద్ ఉన్నారు. ఈ అవార్డు కింద రూ.21 లక్షల ప్రైజ్ మనీ, వాగ్దేవి విగ్రహం, ప్రశంసా పత్రం ఉంటాయి.

## ఇండియాలో ఆపితే
# హాలీవుడ్ మూవీస్ చేసుకుంటా



అర్జున్ రెడ్డి సినిమాతో దర్శకుడిగా అడుగుపెట్టిన సందీప్ రెడ్డి వంగా గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. మొదటి సినిమాలోనే ఎక్స్ ట్రీమ్ ఎమోషన్స్ లో హీరో క్యారెక్టరైజేషన్ ని చూపించి అలాంటి వాడికి లవ్ స్టోరీ ఉంటే ఎలా ఉంటుంది అనే విషయాన్ని సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించారు. సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. అయితే మూవీలో కొన్ని సీన్స్, డైలాగ్స్ పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.

కాంట్రవర్సీ కూడా మూవీకి ప్లస్ అయ్యింది. అర్జున్ రెడ్డి లాంటి సినిమాలు చేస్తే యువత చెడిపోతారు అంటూ చాలా మంది మైక్ ల ముందుకి హడావిడి చేశారు. ఆ సమయంలోనే సందీప్ రెడ్డి ఆసక్తికర వాఖ్యలు చేశారు. తెలుగులో తన సినిమాలు అడ్డుకుంటే బాలీవుడ్ కి వెళ్లి మూవీస్ చేసుకుంటా అని అన్నారు. అలాగే బాలీవుడ్ లోకి వెళ్లి అర్జున్ రెడ్డి రీమేక్ చేసి హిట్ కొట్టారు. దానిపై కూడా తీవ్ర విమర్శలు వచ్చాయి.

తాజాగా యానిమల్ మూవీతో మరో బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకున్నారు. ఈ సినిమాలో హింసని ఎక్కువగా చూపించాడు. అలాగే హీరోయిన్ క్యారెక్టరైజేషన్ పై కొంతమంది సెలబ్రెటీలు విమర్శలు చేశారు. మరీ హీనంగా చూపించారని కామెంట్స్ చేశారు. తనపై విమర్శలు చేసిన అందరికి సందీప్ రెడ్డి వంగా ఇంటర్వ్యూలలో సమాధానం చెబుతూనే ఉన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇంటరెస్టింగ్ కామెంట్స్ చేశారు. తన సినిమాపై విమర్శకులు కామెంట్స్ చేస్తే అస్సలు పట్టించుకొను అని అన్నారు, అయితే ఇండస్ట్రీలో ఉండే సెలబ్రెటీలు కూడా అన్ని తెలిసి మూవీపై విమర్శలు చేయడం కాస్తా బాధగా ఉందని అన్నారు. ఇండియాలో కూడా నన్ను సినిమాలు చేయనీయకపోతే హాలీవుడ్ కి వెళ్లి మూవీస్ చేస్తా అంటూ కామెంట్స్ చేశారు.నాకు భాషా పరిమితులు లేవు. ఏ లాంగ్వేజ్ లో అయిన చేస్తా అంటూ కామెంట్స్ చేశారు. అర్జున్ రెడ్డి సమయంలో సందీప్ రెడ్డి కామెంట్స్ చేసినట్లుగానే బాలీవుడ్ లోకి వెళ్లి మూవీస్ చేస్తూ సక్సెస్ కొడుతున్నారు. స్పిరిట్ మూవీ కూడా పాన్ వరల్డ్ మూవీగానే తెరకెక్కిస్తున్నారు. ఇంగ్లీష్ లో కూడా ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ మూవీ పాన్ వరల్డ్ రేంజ్ లో సక్సెస్ కొడితే సందీప్ రెడ్డి నెక్ట్స హాలీవుడ్ సినిమా చేసిన ఆశ్చర్యపోవాల్సిన పని లేదనే కామెంట్స్ నెటిజన్ల నుంచి వినిపిస్తున్నాయి.

# రికార్డ్ బ్రేక్ ట్రైలర్ లాంచ్



ప్రతి భారతీయుడు కచ్చితంగా చూడాల్సిన చిత్రంగా చదలవాడ శ్రీనివాసరావు గారు దర్శకత్వంలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిలిమ్స్ బ్యానర్ పై చదలవాడ పద్మావతి గారు నిర్మాతగా వ్యవహరిస్తూ వస్తున్న చిత్రం రికార్డ్ బ్రేక్. ఈ సినిమాకి సంబంధించిన గ్లింప్స్, టీజర్ మరియు ట్రైలర్ లాంచ్ ఈవెంట్ చాలా ఘనంగా జరిగింది. ఈవెంట్ కి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాతృదేవోభవ లాంటి గొప్ప సినిమాని అందించిన దర్శకులు అజయ్ కుమార్ గారు గ్లింప్స్ ని, టీజర్ ని నిర్మాత రామ సత్యనారాయణ గారు మరియు ట్రైలర్ ని తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ టి. ప్రసన్నకుమార్ గారు లాంచ్ చేశారు. ఈవెంట్లో తిరుపతి డిస్ట్రిబ్యూటర్ రామకృష్ణ గారు, ఆర్టిస్ట్ నాగార్జున, నిహార్ కపూర్, రఘ్ధ ఇఫ్తాకర్, సత్య కృష్ణ, సంజన, సోనియా, కథా రచయిత అంగిరెడ్డి శ్రీనివాస్ గారు మరియు మ్యూజిక్ డైరెక్టర్ సాబు వర్గీస్ పాల్గొన్నారు.దర్శకుడు చదలవాడ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ : స్వర్గీయ చలపతిరావు గారు మొదటి రోజు నుంచి సినిమా కోసం నాతోపాటు నిలబడ్డారు. ఆయన డబ్బింగ్ చివరలో చెప్పారు. డబ్బింగ్ చెప్పేటప్పుడు సినిమా చూసి బయటకు వస్తూ ఆయన చెప్పిన మాటలు ఎప్పటికీ నేను మర్చిపోలేను. ఈ సినిమా ఇంత చక్కగా రావడానికి నాలో సగభాగం అయిన నా దర్శకుడు అజయ్ కే దక్కుతుంది. ఈ సినిమా ఎంత చక్కగా రావడానికి ఈవెంట్ ఇంత బాగా జరగడానికి నాకు ఎప్పుడూ నాకు పక్కనే కొండంతండగా ఉండేది నా ప్రసన్నకుమార్. ఈ సినిమాలో హీరో అంటూ ఎవరు ఉండరు ఈ సినిమాకి మెయిన్ హీరోలు ఆర్ట్ డైరెక్టర్, ఫైట్ మాస్టర్ మరియు మ్యూజిక్ డైరెక్టర్. ఈ సినిమాకి మ్యూజిక్ కి పనిచేసిన సాబు వర్గీస్ చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు అతనికి చాలా మంచి ఫ్యూచర్ ఉంది. చిన్నప్పుడు మా ఇంటి చుట్టూ నాలుగు టాకీసులు ఉండేవి. కష్టపడి పుల్లలమ్మి సంపాదించిన డబ్బుల్లో సగం నేను నా స్నేహితులు సినిమాల కోసం ఖర్చు పెట్టేవాళ్ళం.

## మున్నార్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న
# రాబిన్‌హుడ్



హీరో నితిన్, టాలెంటెడ్ మేకర్ వెంకీ కుడుములతో చేస్తున్న చిత్రంలో 'రాబిన్హుడ్'గా అందరినీ అలరించబోతున్నారు. ఈ సక్సెస్ ఫుల్ కాంబో యూనిక్, క్రేజీ ప్రాజెక్టో రాబోతోంది. టైటిల్ గ్లింప్స్ అందరి దృష్టిని ఆకర్షించింది. నితిన్ పాత్రను పరిచయం చేసిన గ్లింప్స్ ఫన్నీగా ఉంది, అదే సమ యంలో, కాన్సెప్ట్ , ప్రెజెంటేషన్ పరంగా సరికొత్తగా వుంది. విజయ వంతమైన నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్ను నిర్మిస్తోంది.రాబిన్హుడ్ కీలక షెడ్యూల్ తాజాగా మున్నార్లో పూర్తయింది. ఈ షెడ్యూల్లో ముఖ్యమైన టాకీ పార్ట్, నితిన్, ఇతర నటీనటులపై భారీ యాక్షన్ బ్లాక్ను చిత్రీకరించింది టీం. త్వరలోనే సినిమా తదుపరి షెడ్యూల్ను ప్రారం భించ నున్నారు.నితిన్ సరికొత్త పాత్రలో కనిపించనున్న ఈ సినిమాలో ట్రెండీ లుక్లో అలరిం చనున్నారు. నట కిరీటి రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి అత్యున్నత సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. గ్లింప్స్ కోసం అద్భుతమైన స్కోర్ను అందించారు. సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, ప్రవీణ్ పూడి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్.

## అందరూ చేస్తే
# నేనెందుకు చేయాలి?



అందరూ చేస్తే నేనెందుకు చేయాలి? తెలుగు సినిమా ఝుమ్మంది నాదం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు తాప్సిని ప్రముఖ దర్శకుడు రాఘవేంద్ర రావు పరిచయం చేసిన విషయం తెల్సిందే.

తెలుగు సినిమా ఝుమ్మంది నాదం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు తాప్సిని ప్రముఖ దర్శకుడు రాఘవేంద్ర రావు పరిచయం చేసిన విషయం తెల్సిందే. ఆ సినిమా ఫ్లాప్ అయినా కూడా దర్శకేంద్రుడి హీరోయిన్ బ్రాండ్ వల్ల తాప్సికి టాలీవుడ్ లో వరుసగా ఆఫర్లు దక్కిన విషయం తెల్సిందే.

హీరోయిన్ గా టాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించినా కూడా కమర్షియల్ గా మాత్రం తాప్సికి ఆశించిన స్థాయిలో భారీ విజయాలు దక్కలేదు. దాంతో మెల్లగా బాలీవుడ్ వైపు ఇతర భాషల సినిమాల వైపు తాప్సి అడుగులు వేసింది. అక్కడ ఈ అమ్మడికి అదృష్టం కొద్ది కాలం కలిసి వచ్చి మంచి విజయాలు దక్కి స్టార్ హీరోల సినిమాల్లో ప్రస్తుతం నటిస్తోంది.గతంలో వరుసగా లేడీ ఓరియంటెడ్ యాక్షన్ సినిమాలు చేసిన ఈ అమ్మడు ఇప్పుడు మాత్రం ఆ సినిమాలకు దూరంగా ఉంటుంది. ఆ సినిమాలు చేయక పోవడానికి కారణం పై తాప్సి తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇతర హీరోయిన్స్ అందరూ చేస్తున్న యాక్షన్ సినిమాలను నేను గతంలోనే చేశాను. ఇప్పుడు అందరూ చేస్తే నేను ఎందుకు చేయాలి. ట్రెండ్ కు తగ్గట్లుగా సినిమాలు చేయాలని నేను అనుకోవడం లేదు. అయితే మంచి కథ మరియు నా నుంచి ప్రేక్షకులు ఆశిస్తున్న పాత్ర తో ఎవరు వచ్చినా యాక్షన్ సినిమాలు చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. అందరూ ఏది చేస్తే నేను అదే చేయాలి అని నియమం లేదు. కనుక నాకు నచ్చిన జోనర్ లో సినిమాలు చేసుకుంటూ వెళ్తాను. అంతే తప్ప అందరూ చేస్తున్నారని నేను కూడా అదే తరహా సినిమాలు చేయను. ఒక వేళ అందరూ అవే సినిమాలు చేస్తే ముందు ముందు ప్రతి శుక్రవారం కూడా అవే సినిమాలు ఉంటాయి. కనుక కొత్తగా ప్రయత్నిస్తే తప్పేం లేదు అన్నట్లుగా తాప్సి చెప్పుకొచ్చింది.

# ఆషికి 3లో త్రిప్తి దిమ్రీ



యానిమల్ త్రిప్తి డిమ్రీపై మరో రూమర్ ఇప్పుడు 'యానిమల్' ఫేమ్ త్రిప్తి దిమ్రీని మేకర్స్ ఖరారు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. యానిమల్ను నిర్మించిన టి-సిరీస్ ఈ చిత్రాన్ని కూడా నిర్మిస్తున్నారు.

యానిమల్' విడుదల తర్వాత త్రిప్తి డిమ్రీ దేశంలో సంచలనంగా మారింది. ప్రభాస్ సరసన- స్పిరిట్, కార్తీక్ ఆర్యన్ సరసన - ఆషికి 3 వంటి భారీ అవకాశాల్ని అందు కుందని కథనాలొస్తున్నాయి. కానీ ఇవేవీ అధికారికం కాదు. ఈ రెండు సినిమాల్ని నిర్మిస్తున్న టీసిరీస్ అధికారికంగా ఇంకా దేనినీ ధృవీకరించలేదు. ఆషికి భారతీయ సినిమాలో కల్ట్ క్లాసిక్. దాని సీక్వెల్ ఆదిత్య రాయ్ కపూర్ నటించిన ఆషికీ 2 కూడా బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. శ్రద్ధా కపూర్కు స్టార్ స్టేటస్ తెచ్చిన చిత్రమిది. మ్యూజికల్ బ్లాక్ బస్టర్ లో శ్రద్ధా గాయనిగా నటించింది. ఈ సిరీస్లో మూడో భాగమైన ఆషికీ 3 త్వరలో ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. కార్తీక్ ఆర్యన్ ప్రధాన పాత్రలో నటించనున్నారు.

ఇప్పుడు 'యానిమల్' ఫేమ్ త్రిప్తి దిమ్రీని మేకర్స్ ఖరారు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. యానిమల్ను నిర్మించిన టి-సిరీస్ ఈ చిత్రాన్ని కూడా నిర్మిస్తున్నారు. త్రిప్తి డిమ్రీని కథానాయికగా తీసుకున్నారని కొన్ని మీడియాలు కథనాలు రాస్తున్నాయి. కానీ దీనిపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా లేదు. ఇంతకుముందు ఆషికి 3లో త్రిప్తిని ఎంపిక చేసామని వస్తున్న వార్తల్లో నిజం లేదని నిర్మాతలు వ్యాఖ్యానించారు. కానీ ఇంతలోనే తన పేరును ముడిపెడుతూ ఆషిఖి 3 గురించి ప్రచారం సాగించడం ఆసక్తిని కలిగిస్తోంది.

# భూతద్ధం భాస్కర్ నారాయణ
## శివ ట్రాప్ ట్రాన్స్ సాంగ్



ఇండియన్ సినిమాలో తొలి 5 జెనరేటడ్ లిరికల్ వీడియోగా భూతద్ధం భాస్కర్ నారాయణ 'శివ ట్రాప్ ట్రాన్స్' సాంగ్ -భూతద్ధం భాస్కర్ నారాయణ 5 జెనరేటడ్ 'శివ ట్రాప్ ట్రాన్స్' లిరికల్ వీడియో గూస్ బంప్స్ తెప్పించింది: సాంగ్ లాంచ్ ఈవెంట్ లో హీరో సుహాస్ మూవీ టీం శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్ధం భాస్కర్ నారాయణ అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈ సినిమాకి పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్, సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో అలరించిన ట్రైలర్ ప్రేక్షకుల్లో క్యురియాసిటీ పెంచింది. న్యూ ఏజ్ స్టార్ కంపోజర్ శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్న ఈ చిత్రం టైటిల్ సాంగ్ వైరల్ అయ్యింది. మార్చి 1న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రం నుంచి 'శివ ట్రాప్ ట్రాన్స్' పాటని రిలీజ్ చేశారు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణీ ఈ పాటని లాంచ్ చేశారు. శ్రీచరణ్ పాకాల కంపోజ్ చేసిన ఈ పాట గూస్ బంప్స్ తెప్పించింది. చైతన్య ప్రసాద్ అందించిన లిరిక్స్ అద్భుతంగా వున్నాయి. సింగల్ కాలభైరవ హై ఎనర్జీతో పాడిన ఈ పాట నిజంగానే ఒక ట్రాన్స్ లోకి తీసుకెళుతుంది. ఈ పాట లిరికల్ విజువల్స్ చాట్ జీపీటీని ఉపయోగించి రూపొందించారు. ఇండియన్ సినిమాలో మొదటి 5 జెనరేటడ్ లిరికల్ వీడియో ఇదే కావడం విశేషం. హీరో సుహాస్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సాంగ్ లాంచింగ్ ఈవెంట్ గ్రాండ్ గా జరుగింది. దర్శకుడు విజయ్ కనకమేడల, హీరోయిన్ వర్ష బొల్లమ్మ ఈ వేడుకలో అతిథులుగా పాల్గొన్నారు. సాంగ్ లాంచ్ ఈవెంట్ లో ముఖ్య అతిథిగా హాజరైన హీరో సుహాస్ మాట్లాడుతూ.. నిర్మాతలు స్నేహాల్, శశిధర్, కార్తీక్ గారికి, దర్శకుడు పురుషోత్తం రాజ్ కు అభినందనలు. ప్రొడక్షన్ వాల్యూస్ చాలా అద్భుతంగా వున్నాయి. కలర్ ఫోటోకి ముందు 'మను చరిత్ర' సినిమాలో శివ స్నేహితుడిగా చేశాను. రాజ్ కందుకూరిగా నిజంగా తన బిడ్డలానే చూసుకునే వారు. నేను హీరో కాకముందే హీరోలా చూశారు. శివ చాలా మంచోడు. వెరీ జెన్యూన్ పర్సన్. రాశి చాలా మంచి నటి. రాబోయే నా 'ప్రసన్నవదనం' సినిమాలో తనతో నటించాను. చైతన్య ప్రసాద్ గారు లిరిక్స్ గూస్ బంప్స్ తెప్పించాయి. శ్రీచరణ్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు.భూతద్ధం భాస్కర్ నారాయణ మార్చి 1న థియేటర్స్ లోకి వస్తుంది. తప్పకుండా అందరూ చూడాలి" అని కోరారు.

# ఇంద్రాణి ట్రైలర్ లాంచ్



యానీయా భరద్వాజ్, కబీర్ దుహాన్ సింగ్ ప్రధాన పాత్రలలో నటిస్తోన్న చిత్రం ఇంద్రాణి. అత్యాదునిక సాంకేతక ప్రమాణాలతో, వినూత్నభరితమైన టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో ఈ మూవీ రూపొందుతోంది. ఈ మూవీ ద్వారా స్టెఫన్ పల్లం దర్శకుడిగా పరిచయ మవుతుండగా వెరోనికా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై స్టాన్లీ సుమన్ బాబు నిర్మాణ సారథ్యంలో సుధీర్ వేల్పుల, రెడ్డి, జైసన్ సహా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. సాయి కార్తిక్ సంగీత దర్శకత్వం వహించారు. ప్రనయిత జిజిన, గరీమా కౌశల్, ప్రతాప్ సింగ్, అజయ్, సప్తగిరి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన టీజర్కి మంచి రెస్పాన్స్ రాగా తాజాగా ఈ మూవీ ట్రైలర్ను హైదరాబాద్లోని పార్క్ హయాత్ హోటల్లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మెలోడి బ్రహ్మ మణిశర్మ, ప్రముఖ నిర్మాత అనీల్ సుంకర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో...మెలోడిబ్రహ్మ మణిశర్మ మాట్లాడుతూ – "ఇంద్రాణి ట్రైలర్ చాలా బాగుంది. సాంగ్స్ కూడా బాగున్నాయి. ఆల్ ది వెరీ బెస్ట్ టు సాయి కార్తిక్. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ " అన్నారు.ప్రముఖ నిర్మాత అనీల్ సుంకర మాట్లాడుతూ – 'అమెరికాలో ఉంటూ కూడా ఇక్కడ మూవీ నిర్మించిన కేకే రెడ్డి గారికి వారి మిత్రులకి ఆల్ ది బెస్ట్..అక్కడ ఉండి సినిమా నిర్మించడం ఎంత కష్టమో నాకు తెలుసు. సినిమా మీద ప్యాషన్ ఉంటే తప్ప అది సాధ్యం కాదు..వారు నా మిత్రులు అని చెప్పుకోవడానికి నేనే గర్వపడుతున్నాను. ఇంద్రాణి పేరులోనే క్రియేటివిటీ ఉంది. పోస్టర్ చూడగానే డైరెక్టర్ విజన్ అర్థమైంది. ట్రైలర్ చాలా గ్రాండ్గా ఉంది. వారి కష్టం, ఖర్చు రెండు కనిపిస్తున్నాయి. ఏప్రిల్ 5న రిలీజ్ చేస్తున్నారు. వారికి మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను'అన్నారు.

# లియో 2 పై క్లారిటీ ఇచ్చేసిన లోకేష్ కనగరాజ్



ఇళయ దళపతి విజయ్ హీరోగా త్రిష కృష్ణన్ హీరోయిన్ గా దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన అవైటెడ్ యాక్షన్ డ్రామా చిత్రం లియో. మరి లోకేష్ తన సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా తెరకెక్కించగా మాసివ్ హైప్ ని అందుకున్న ఈ సినిమా రిలీజ్ అయ్యాక మాత్రం కాస్త అనుకున్న అంచనాలు అందుకోలేదని టాక్ వచ్చింది.

అయినప్పటికీ బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్ళని కొల్లగొట్టిన ఈ చిత్రానికి కూడా పార్ట్ 2 ఉన్నట్టుగా లోకేష్ కనగరాజ్ చెప్పకనే చెప్పాడు. కానీ ఈ మధ్య విజయ్ తన సినిమా కెరీర్ 69వ సినిమాతో ఆపేస్తున్నట్టుగా చెప్పి అందరికీ షాకిచ్చాడు. దీనితో లియో పార్ట్ 2 లేనట్టే అని అంతా అనుకున్నారు. కానీ లేటెస్ట్ గా లోకేష్ కనగరాజ్ క్రేజీ అప్డేట్ ఇవ్వడం కాస్త ఆశలు రేకెత్తించింది.

లోకేష్ రీసెంట్ గా పాల్గొన్న ఓ ప్రోగ్రాం లో మాట్లాడుతూ తన నుంచి పాజిబులిటీ ఉన్న సీక్వెల్స్ లానే లియో కూడా తప్పకుండా పార్ట్ 2 ఉందని కన్ఫర్మ్ చేసాడు. దీనితో విజయ్ ఫ్యాన్స్ అయితే మరో సినిమాలో తమ అభిమాన హీరో కనిపించకపోతాడా అని కొంచెం అసలు అయితే లోకేష్ మాటలతో పెంచుకున్నారు. మరి ఏమవుతుందో ఏంటి అనేది కాలమే నిర్ణయించాలి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.